TGTEL/26/A2635

# DD9 వార్త

వాస్తవాలు పలుకు

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 60 | 12-07-2026 ఆదివారం | పేజీలు: 08 | వెల: 3/-

## కాళేశ్వరం జలాలతో నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలి



04






# మూగబోయిన మధురగానం..

**ఎస్. జానకి కన్నుమూత**

- వయోభారంతో వచ్చిన అనారోగ్య సమస్యలతో మైసూరులో తుదిశ్వాస
- ఆరు దశాబ్దాలకు పైగా భారతీయ సినీ సంగీతాన్ని మంత్రముగ్ధులను చేసిన గానగంధర్వి
- తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం సహా 18కు పైగా భాషల్లో వేలాది పాటలు
- 1957లో తొలి సినీ గీతంతో ప్రారంభమైన అపూర్వ సంగీత ప్రయాణం
- 40 వేలకుపైగా పాటలు ఆలపించి అరుదైన రికార్డు సృష్టించిన జానకి
- 'వెన్నెల్లో గోదారి అందం' పాటకు జాతీయ ఉత్తమ గాయనిగా గుర్తింపు
- నాలుగు జాతీయ పురస్కారాలు, 30కుపైగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డులతో ఘన గౌరవం
- దక్షిణాది సినీ సంగీతానికి ఓ స్వర్ణయుగాన్ని అందించిన అపూర్వ గాయని
- భావవ్యక్తీకరణకు ప్రతిరూపంగా నిలిచిన జానకి గానం
- భారతీయ సంగీత ప్రపంచానికి తీరని లోటు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

భారతీయ సినీ సంగీత ప్రపంచం ఓ మహోన్నత గాయనిని కోల్పోయింది. దక్షిణాది సంగీత అభిమానులు ప్రేమగా నైటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా మిగతా 2లో..



# వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలు

- తీరిన జిల్లా రైతాంగ దశాబ్దాల సాగునీటి కల
- కృష్ణమ్మ ఒడికి చేరిన గోదావరి నదీ జలాలు
- సాకారమైన రైతాంగ దశాబ్దాల స్వప్నం
- వైరా రిజర్వాయర్‌ను ముద్దాడిన గోదావరి నదీ జలాలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంకల్పం
- పట్టుబట్టి ప్రతిష్టాత్మక లింక్ కెనాల్ పూర్తి చేయించిన వైనం
- రూ.100 కోట్ల వ్యయంతో రాజీవ్ లింక్ కెనాల్
- రికార్డు సమయంలో పనులు పూర్తి చేసిన యంత్రాంగం
- రెండు జిల్లాల పరిధిలో లక్షలాది ఎకరాలకు భరోసా
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రైతులకు శాశ్వత పరిష్కారం



02

# 117 సీట్లు కాదు.. కాంగ్రెస్‌కు 7 సీట్లు కూడా రావు!

- రాజకీయాలు కాదు, రైతుల కోసమే మాట్లాడుతున్నా: కేటీఆర్
- రిజర్వాయర్లలో కేవలం 23% మాత్రమే నీటి నిల్వలు
- కన్నెపల్లి నుంచి నీటి ఎత్తిపోతలపై రిటైర్డ్ ఇంజినీర్ల సూచనలు
- 100 రోజుల్లో 200 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేయొచ్చని ప్రతిపాదన
- గోదావరి బేసిన్‌ను సస్యశ్యామలం చేయవచ్చన్న కేటీఆర్
- ఇంజినీర్ల సూచనలను అమలు చేయడం లేదని సీఎం పై విమర్శలు
- కాళేశ్వరం అంశంపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన బీఆర్ఎస్
- రైతుల ప్రయోజనాలే తమ ప్రధాన లక్ష్యమని కేటీఆర్ స్పష్టం



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రంలో నీటి నిర్వహణ, రైతుల పరిస్థితి, కాళేశ్వరం ప్రాజెక్టు, రాజకీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మాట్లాడేది రాజకీయ అంశాలపై కాదని, పూర్తిగా రైతుల ప్రయోజనాల కోసమేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం కేవలం 23% మాత్రమే నీరు ఉందని, మిగిలిన 77% సామర్థ్యం ఖాళీగా ఉందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఇంజినీర్లు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసి కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి మేడిగడ్డతో సంబంధం లేకుండా నీటిని ఎత్తిపోయవచ్చని సూచించారని కేటీఆర్ తెలిపారు. రోజుకు 2 టీఎంసీల చొప్పున 100 రోజుల పాటు నీటిని లిఫ్ట్ చేస్తే సుమారు 200 టీఎంసీల నీటితో గోదావరి బేసిన్‌ను సస్యశ్యామలం చేయవచ్చని వారు సూచించారని చెప్పారు. అయితే ఈ సూచనలను అమలు చేయకుండా సీఎం భేషజాలకు పోతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి ప్రకృతి వల్ల వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా 2లో..

# ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే కుట్ర

- కాళేశ్వరంపై బీజేపీ, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- వాస్తవాలు ప్రజలకు చెబుతున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి
- మాజీ మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల వ్యాఖ్యలు
- కాళేశ్వరంపై ఈటల అవాస్తవాలు చెప్పారని.. ఆ వ్యాఖ్యలతో తన గౌరవం కోల్పోయారని విమర్శ
- మేడిగడ్డ లోపాలు కేసీఆర్ హయాంలోనే బయటపడ్డాయని స్పష్టీకరణ
- 2020లోనే ఇంజినీర్లు హెచ్చరించినా బీఆర్ఎస్ పట్టించుకోలేదన్న ఆరోపణ
- నిర్లక్ష్యంతోనే లోపాలు పెరిగి మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని వ్యాఖ్య
- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలం ఎన్డీఎస్ఏ నివేదిక
- ప్లానింగ్, డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నాయని విమర్శ
- కేసీఆర్, హరీశ్‌రావు అబద్ధపు ప్రచారం మానుకోవాలని సీఎం సూచన

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకే ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈటల చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని, ఆయనపై తమకు వ్యక్తిగతంగా గౌరవం ఉన్నప్పటికీ ఆ వ్యాఖ్యలతో తన గౌరవాన్ని తానే తగ్గించుకున్నారని అన్నారు.

శనివారం సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. 2019 జూన్ 21న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించారని గుర్తుచేశారు.

ప్రాజెక్టు ప్రారంభమైన కొద్ది నెలల్లోనే మేడిగడ్డ



బ్యారేజ్‌లో నిర్మాణ లోపాలు బయటపడ్డాయని సీఎం తెలిపారు. 2020 మే 18న అప్పటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణారెడ్డి ప్రభుత్వానికి లేఖ రాసి బ్యారేజ్‌లో ఉన్న లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని సూచించారని వెల్లడించారు. అప్పటికే ఇంజినీర్లు పలు సాంకేతిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా బీఆర్ఎస్ ప్రభుత్వం మిగతా 2లో..

## షాబాద్ ఆరుగురి హత్యలు ముమ్మాటికీ

# ప్రభుత్వ హత్యలే

- ప్రభుత్వ వైఫల్యమే కారణం: హరీష్
- సీఎం రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్
- సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకోవడంపై ఆగ్రహం
- బాధితురాలికి రూ. కోటి డిపాజిట్ చేయాలన్న డిమాండ్

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో జరిగిన ఆరుగురి హత్యోదంతంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధిపేటలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘోర సామూహిక హత్య హృదయవిదారకమైనదని, ఈ ఘటనతో రాష్ట్రంలోని ఆడపిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గు




రవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వ పూర్తి వైఫల్యం వల్లే ఈ దారుణం జరిగిందని దుయ్యబట్టారు. న్యాయం కోసం బాధితులు నెలల తరబడి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి మిగతా 2లో..

# హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్..

- తెలంగాణకు రూ.5 వేల కోట్ల రైల్వే బడ్జెట్
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి
- హైదరాబాద్‌ను చెన్నై, బెంగళూరుతో అనుసంధానిస్తాం
- తెలంగాణకు రూ.5 వేల కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించాం
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటన
- రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు కేంద్రం నిధుల మంజూరు
- దేశవ్యాప్తంగా 1,300 స్టేషన్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరణ
- ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయిందన్న రైల్వే శాఖ

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర రైల్వే, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహించిన *'వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర'* సదస్సులో కేంద్ర బొగ్గు, మిగతా 2లో..



# గుండెలు పగిలే శోకం..

# దైవాలగూడలో రాక్షసక్రీడ!

- ఏ పాపమూ ఎరుగని పసి ప్రాణాలు
- లోకం తెలియని అమాయకులు..
- ఒకే రాత్రి ఉన్మాది ప్రతీకారానికి బలైన ఆరు నిండు జీవాలు!
- కన్నీటి మడుగులో గ్రామం..
- పగతో రగిలిన కిరాతకుడి కత్తి వేటు!
- ఆ అర్ధరాత్రి వేళ ముంచుకొచ్చిన మరణం
- రెండు కుటుంబాల్లో మిగిలిన అనంత విషాదం..
- పసిమొగ్గలను సైతం వదల్లేని రాక్షసత్వం!





**హైదరాబాద్, (డిడి9 వార్త):**

రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఆరుగురి హత్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించాయి. ఒకే రాత్రిలో ఇద్దరు చిన్నారులు, తన భార్య, పోక్సో కేసు నమోదు చేయించిన మైనర్ బాలిక, ఆమె తల్లి, నాయనమ్మలను అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. పోక్సో కేసు పెట్టారనే మిగతా 2లో..

# మూగబోయిన మధురగానం..

మొదటిపేజీ తరువాయి

అని పిలుచుకునే ప్రముఖ నేపథ్య గాయని ఎస్. జానకి కన్నుమూశారు. వయోభారంతో వచ్చిన ఆరోగ్య సమస్యల కారణంగా మైసూరులోని అపోలో ఆస్పత్రిలో కార్డియెక్ అరెస్ట్‌తో ఆమె మృతి చెందారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే సినీ, సంగీత, రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభిమానులు, సంగీత ప్రియులు సోషల్ మీడియా వేదికగా ఆమెకు నివాళులర్పిస్తున్నారు.

1938 ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా పల్లపట్లలో జన్మించిన జానకి చిన్నప్పటి నుంచే సంగీతంపై అపారమైన ఆసక్తి కనబరిచారు. చిన్న వయసులోనే ఆకాశవాణి నిర్వహించిన జాతీయ స్థాయి గాన పోటీల్లో ప్రతిభ చాటుకుని తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్నారు. అదే ఆమె సంగీత జీవితానికి బలమైన పునాది అయింది. జానకి సినీ గాన ప్రయాణం 1957లో ప్రారంభమైంది. తమిళ చిత్రం విధియిన్ విలయట్టు కోసం ఆమె తొలి సినీ పాటను రికార్డు చేశారు. అదే ఏడాది తెలుగు చిత్రం *'ఎంఎల్ఏ'* కోసం కూడా పాటలు పాడి తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టారు. అలా మొదలైన ఆమె ప్రయాణం ఆరు దశాబ్దాలకుపైగా నిరాటంకంగా కొనసాగింది.

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు 18కు పైగా భారతీయ, విదేశీ భాషల్లో ఆమె పాటలు ఆలపించారు. వివిధ అంచనాల ప్రకారం ఆమె *40 వేలకు పైగా పాటలు* పాడి భారతీయ సినీ సంగీత చరిత్రలో అత్యధిక గీతాలు ఆలపించిన గాయనుల్లో ఒకరిగా నిలిచారు. భావాలను స్వరంలో ఒలికించడంలో జానకి ప్రత్యేకత అసాధారణం. విషాదం, ప్రేమ, భక్తి, జానపదం, శృంగారం, హాస్యం, చిన్నపిల్లల గొంతు, వృద్ధురాలి స్వరం.. ఇలా ఏ భావాన్నైనా తన గాత్రంతో సజీవంగా వినిపించగల అరుదైన ప్రతిభ ఆమె సొంతం. అందుకే సంగీత దర్శకులు ఎం.ఎస్. విశ్వనాథన్, సత్యం, కె.వి. మహదేవన్, చక్రవర్తి, ఇళయరాజా, ఎం.ఎం. కీరవాణి, ఏ.ఆర్. రెహమాన్ తదితరుల అభిమాన గాయనిగా నిలిచారు.

తెలుగు సినీ సంగీతంలో జానకి ఆలపించిన ఎన్నో గీతాలు చిరస్థాయిగా నిలిచిపోయాయి. *"మౌనమేలనోయి", *"మాటరాని మౌనమిది"*, *"ప్రియతమా"*, *"ఓం నమః"*, *"తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు"*, *"ఇందువదన"*, *"ఆకాశం ఏనాటిదో"*, *"సిరిమల్లె పువ్వా"*, *"వెన్నెల్లో గోదారి అందం"** వంటి ఎన్నో పాటలు తరతరాల సంగీతాభిమానులను అలరించాయి. జానకి నాలుగు సార్లు జాతీయ ఉత్తమ నేపథ్య గాయనిగా ఎంపికయ్యారు. తెలుగులో *1984లో విడుదలైన 'సీతార' చిత్రంలోని 'వెన్నెల్లో గోదారి అందం' పాటకు* ఆమె జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ పాట ఆమె గాన ప్రస్థానంలో అత్యంత గొప్ప మైలురాయిగా నిలిచింది. తమిళం, మలయాళంలో కూడా ఆమె జాతీయ అవార్డులు గెలుచుకున్నారు.

జాతీయ పురస్కారాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక ప్రభుత్వాల నుంచి అనేక రాష్ట్ర పురస్కారాలు అందుకున్నారు. మొత్తం మీద 30కుపైగా రాష్ట్ర స్థాయి అవార్డులు, జీవిత సాఫల్య పురస్కారాలు ఆమెను వరించాయి. 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్ పురస్కారాన్ని ఆలస్యంగా ప్రకటించారనే కారణంతో ఆమె సున్నితంగా తిరస్కరించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సుమారు ఆరు దశాబ్దాల పాటు భారతీయ సంగీత ప్రపంచాన్ని తన మధుర గానంతో మంత్రముగ్ధులను చేసిన జానకి 2017లో ప్రత్యక్ష సంగీత కచేరీలకు వీడ్కోలు పలికారు. మైసూరులో నిర్వహించిన సంగీత కార్యక్రమంతో తన వేదిక గాన ప్రయాణాన్ని ముగించారు. అయితే ఆమె ఆలపించిన వేలాది పాటలు నేటికీ సంగీతాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఎస్. జానకి మరణంతో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో ఒక మహోన్నత అధ్యాయం ముగిసింది. ఆమె గాత్రం ఇక వినిపించకపోయినా, ఆమె పాడిన వేలాది గీతాలు శాశ్వతంగా సంగీతాభిమానుల హృదయాల్లో మారుమోగుతూనే ఉంటాయి. ఆమె స్వరం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.

# ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే కుట్ర

మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.

నిర్మాణంలో ఉన్న లోపాలను సకాలంలో సరిచేయకపోవడంతో సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చాయని సీఎం చెప్పారు. 2022 జూలై 14న వరదల కారణంగా కన్నెపల్లి పంప్‌హౌస్ దెబ్బతిందని, ఇప్పటి వరకు అది పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదని పేర్కొన్నారు. అనంతరం 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం ప్రాజెక్టులోని లోపాలను బహిర్గతం చేసిందని అన్నారు.

మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు ఘటన తర్వాత కాదు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్డీఎస్ఏ) కమిటీని ఏర్పాటు చేశారని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నీటి నిల్వకు అనుకూలంగా లేవని ఎన్డీఎస్ఏ తన ప్రాథమిక, తుది నివేదికల్లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ప్రాజెక్టు ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణలో తీవ్ర లోపాలు ఉన్నాయని నిపుణుల కమిటీ తేల్చిందని చెప్పారు. ఎన్డీఎస్ఏ నివేదికలో సూచించిన లోపాలను సరిచేయాలని నిపుణులు పదేపదే సూచించినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని సీఎం ప్రశ్నించారు. ప్రారంభ దశలోనే సమస్యలను పరిష్కరించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదని అన్నారు. అధికారుల హెచ్చరికలు, నిపుణుల సూచనలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రాజెక్టుకు నష్టం వాటిల్లిందని ఆరోపించారు.

# షాబాద్ ఆరుగురి హత్యలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

మొదటిపేజీ తరువాయి

అలసిపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ ఘటనలో ముగ్గురు అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఘోరం జరిగినా రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టయినా లేదని హరీష్‌రావు విమర్శించారు.

**హోంమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యారు**

ఈ దారుణానికి సీఎం రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హోంమంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా ఫెయిల్ అయ్యారని, ఆయనకు కొంచెమైనా మానవత్వం ఉంటే తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అధికార పార్టీ ఒత్తిళ్లకు, అవినీతికి లొంగిపోవడం వల్లే నిందితుడికి బెయిల్ వచ్చిందని ఆరోపించారు. ఒక పోక్సో (POCSO) కేసు నిందితుడు ఇంతటి దారుణానికి ఒడిగడుతుంటే, నెల రోజుల పాటు పరారీలో ఉన్నా పోలీసులు అతడిని పట్టుకోలేకపోవడం వారి చేతకానితనానికి నిదర్శనమన్నారు. నిందితుడికి ప్రభుత్వం, పోలీసులు పరోక్షంగా సహకరించారని ఆరోపించారు. ఈ కేసులో కేవలం ఒక ఎస్సైని సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని మండిపడ్డారు. ప్రస్తుతం పోలీసులు శాంతిభద్రతలను పక్కనబెట్టి, ల్యాండ్ సెటిల్‌మెంట్ల కోసం ఒక రాజకీయ వ్యవస్థగా మారిపోయారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

సబితా ఇంద్రారెడ్డి అడ్డగింతపై ఆగ్రహం.. బాధితురాలికి రూ. కోటి డిపాజిట్ చేయాలి

బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు తమ ప్రతాపం చూపిస్తూ అడ్డుకోవడాన్ని హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. తప్పు చేసిన దొంగలకు, హంతకులకు సహకరిస్తున్న పోలీసులు, పరామర్శించడానికి వెళ్లే విపక్ష నేతలపై జులుం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను నిమిషాల్లో అరెస్ట్ చేసే పోలీసులు.. హంతకులను ఎందుకు పట్టుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. ఈ ఘటనలో ఆ కుటుంబంలో ఒకే ఒక్క అమ్మాయి ప్రాణాలతో బతికిందని, ఆమె కూడా దివ్యాంగురాలని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆ దివ్యాంగ అమ్మాయి భవిష్యత్తు కోసం ఆమె పేరు మీద కోటి రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్ (Fixed Deposit) చేయాలని హరీష్ రావు గట్టిగా డిమాండ్ చేశారు.

# వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలు

- తీరిన జిల్లా రైతాంగ దశాబ్దాల సాగునీటి కల
- కృష్ణమ్మ ఒడికి చేరిన గోదావరి నదీ జలాలు
- సాకారమైన రైతాంగ దశాబ్దాల స్వప్నం
- వైరా రిజర్వాయర్‌ను ముద్దాడిన గోదావరి నదీ జలాలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంకల్పం
- పట్టుబట్టి ప్రతిష్టాత్మక లింక్ కెనాల్ పూర్తి చేయించిన వైనం
- రూ.100 కోట్ల వ్యయంతో రాజీవ్ లింక్ కెనాల్
- రికార్డు సమయంలో పనులు పూర్తి చేసిన యంత్రాంగం
- రెండు జిల్లాల పరిధిలో లక్షలాది ఎకరాలకు భరోసా
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రైతులకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్, (డిడి9 వార్త):

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగ చరిత్రలో సరికొత్త సువర్ణాధ్యాయం లిఖించబడింది. ఈ ప్రాంత రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి కల ఎట్టకేలకు సాకారమైంది. సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ నుంచి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా పరుగులెత్తుకుంటూ వచ్చిన గోదావరి నదీ జలాలు వైరా రిజర్వాయర్‌కు విజయవంతంగా చేరుకున్నాయి. సుదీర్ఘ కాలంగా నీరు లేక వెలవెలబోయిన రిజర్వాయర్ ఇప్పుడు గోదావరి జలాల రాకతో జలకళను సంతరించుకుంది. పవిత్ర గోదావరి నదీ జలాలు వైరా జలాశయాన్ని ముద్దాడటంతో స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ అద్భుత ఘట్టం జిల్లా వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నడిపించనుంది.

ఈ సుదీర్ఘ సాగునీటి స్వప్నం ఆచరణలోకి రావడానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన గట్టి సంకల్పం, పట్టుదలే ప్రధాన కారణం. ఉమ్మడి ఖమ్మం జిల్లాను సాగునీటి పరంగా సస్యశ్యామలం చేయాలనేది ఆయన సుదీర్ఘ కాలపు ఆశయం. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మంత్రి తుమ్మల.. నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించారు. అధికారులు, ఇంజనీర్లను సమన్వయం చేస్తూ ఆటంకాలను అధిగమించారు. గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించాలనే ఆయన దృఢ నిశ్చయం నేడు విజయవంతంగా ముగియడంతో జిల్లా వ్యాప్తంగా ఆయనపై ప్రశంసల జల్లు కురుస్తోంది. గోదావరి జలాలను విజయవంతంగా మళ్లించడం కోసం ప్రభుత్వం సుమారు వంద కోట్ల రూపాయల భారీ వ్యయంతో రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణాన్ని చేపట్టింది. సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువను వైరా రిజర్వాయర్‌తో అనుసంధానించేలా ఈ సరికొత్త కాలువ రూపకల్పన జరిగింది. భారీ నిధులను కేటాయించడమే కాకుండా, పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. సాంకేతిక సవాళ్లను అధిగమిస్తూ, రికార్డు సమయంలో ఈ లింక్ కెనాల్ నిర్మాణాన్ని పూర్తి చేయడం విశేషం. ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ఇచ్చిన ప్రాధాన్యత వల్లే ఇంత వేగంగా నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సరికొత్త కాలువ ద్వారా కేవలం ఒక ప్రాంతానికే కాకుండా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు అత్యంత నమ్మకమైన రీతిలో సాగునీరు అందనుంది. ఈ రెండు జిల్లాల్లోని వ్యవసాయ భూములకు శాశ్వతంగా సాగునీటి కొరతను తీర్చాలనే ఏకైక లక్ష్యంతో ప్రభుత్వం ఈ బృహత్తర ప్రణాళికను అమలు చేసింది. నిరంతరం నీటి ఇబ్బందులతో సతమతమయ్యే రైతులకు ఈ ప్రాజెక్ట్ ఒక పెద్ద భరోసాగా నిలిచింది. ఇకపై సాగునీటి కోసం వేరే వనరులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా, రెండు పంటలకూ పుష్కలంగా నీరు అందుతుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంతో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగ చరిత్రలోనే అత్యంత కీలకమైన మైలురాయి నమోదైంది. కృష్ణా బేసిన్ పరిధిలోకి వచ్చే వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి నది జలాలు చేరడం ద్వారా.. క్షేత్రస్థాయిలో కృష్ణా, గోదావరి నదుల అనుసంధాన ప్రక్రియ అద్భుతంగా సాకారమైంది. భౌగోళికంగా రెండు వేర్వేరు నదీ పరివాహక ప్రాంతాలను కాలువల ద్వారా కలపడం వల్ల భవిష్యత్తులో నీటి కొరత అనే మాటే రాదని సాగునీటి రంగ నిపుణులు కొనియాడుతున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టం భవిష్యత్ నీటిపారుదల ప్రాజెక్టులకు దిక్సూచిగా నిలుస్తుంది.

నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరానికి నీరు అందక ప్రతి ఏటా రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. సాగర్ నుంచి వచ్చే నీరు టెయిల్ ఎండ్ (చివరి భూములు) కు చేరేసరికి సగం ఎండిపోయే పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు వైరా రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు ప్రవహించడంతో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయి. సాగర్ ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరానికి సైతం పుష్కలంగా, తగిన సమయంలో నీరు అందించే మార్గం సుగమమైంది. దీనివల్ల చివరి భూముల రైతుల దశాబ్దాల సాగునీటి కష్టాలకు శాశ్వతంగా ముగింపు పడినట్లయింది.

ఈ ప్రాంతంలో దశాబ్దాలుగా తీవ్రమైన సాగునీటి ఇబ్బందులు, అకాల వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండేవి. సకాలంలో వర్షాలు పడక, చెరువుల్లో నీరు లేక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా చితికిపోయేవారు. అలాంటి కరువు పీడిత నేలకు ఇప్పుడు గోదావరి జలాలు ఒక సంజీవనిలా మారబోతున్నాయి. వర్షాలతో సంబంధం లేకుండా, నమ్మకమైన సాగునీటి వనరు అందుబాటులోకి రావడంతో రైతులు ఇకపై ధైర్యంగా వ్యవసాయం చేసుకోవచ్చు. ఈ పవిత్ర జలాలు భూగర్భ జల మట్టాన్ని కూడా పెంచి, తాగునీటి ఎద్దడిని సైతం నివారిస్తాయని అంచనా వేస్తున్నారు. గోదావరి జలాల రాకతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కాబోతోంది. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లా వ్యవసాయ రంగంలో శాశ్వత స్థిరత్వం ఏర్పడటమే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. తమ పొలాలకు గోదావరి నీరు వస్తుందని కలగన్న స్థానిక రైతాంగ లోకంలో నేడు సరికొత్త ఆశలు చిగురించాయి. కాలువల వెంట నీరు ప్రవహిస్తుంటే రైతులు గంగమ్మకు పూజలు చేస్తూ తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఈ ప్రాజెక్టు ద్వారా నిజమైందని సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# గుండెలు పగిలే శోకం.. దైవాలగూడలో రాక్షసక్రీడ!

మొదటిపేజీ తరువాయి



కక్షతో ఈ ఘాతుకానికి పాల్పడిన రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉండగా, అతడి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండల కేంద్రంలోని దైవాలగూడకు చెందిన రాజ్‌కుమార్ (28)పై మైనర్ బాలికను వేధించాడనే ఆరోపణలతో ఈ ఏడాది మే 16న పోక్సో కేసు నమోదైంది. ఆ కేసులో అరెస్టయిన అతడు అనంతరం బెయిల్‌పై విడుదలయ్యాడు. అయితే తనపై కేసు నమోదు చేయించిన కుటుంబంపై తీవ్ర కక్ష పెంచుకున్న రాజ్‌కుమార్ శుక్రవారం అర్ధరాత్రి అమానుష హత్యాకాండకు తెరలేపాడు. మొదట షాబాద్‌లోని పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో నివసిస్తున్న 17 ఏళ్ల మైనర్ బాలిక ఇంటికి వెళ్లిన నిందితుడు ఆమెను బలవంతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ సమయంలో బాలిక తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మ అడ్డుకోవడంతో వారిద్దరిపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. తీవ్ర గాయాలతో వారు అక్కడికక్కడే మృతి చెందారు.

అనంతరం మైనర్ బాలికను బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లిన రాజ్‌కుమార్, దైవాలగూడ సమీపంలోని అఖిల్‌సాగర్ చెరువు వద్దకు తీసుకెళ్లి ఆమెను కూడా అత్యంత దారుణంగా హత్య చేశాడు. గొంతు కోసి హతమార్చిన అనంతరం అక్కడి నుంచి తన ఇంటికి వెళ్లాడు. అక్కడ కూడా అతడి క్రూరత్వం ఆగలేదు. తన భార్య సరిత (33), నాలుగేళ్ల కుమారుడు పరీక్షిత్, రెండేళ్ల కుమారుడు దైవీక్షిత్‌లపై కత్తితో దాడి చేసి ముగ్గురినీ హత్య చేశాడు. భార్యతో పాటు కన్నబిడ్డలను కూడా అత్యంత దారుణంగా చంపడం పోలీసులను సైతం విస్మయానికి గురిచేసింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, మరో కుటుంబానికి చెందిన ముగ్గురిని వరుసగా హత్య చేయడంతో ప్రాంతమంతా భయానక వాతావరణం నెలకొంది.

ఈ ఘాతుకం అనంతరం రాజ్‌కుమార్ తన తండ్రి అరుణ్‌కుమార్‌కు ఫోన్ చేసి "నేనే ఆరుగురిని చంపాను... నేను కూడా చనిపోతున్నా" అని చెప్పినట్లు సమాచారం. దీంతో ఆందోళన చెందిన తండ్రి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న షాబాద్ పోలీసులు రెండు ప్రాంతాలకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన సమాచారం అందుకున్న ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సంఘటన స్థలాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఘటనకు సంబంధించిన ప్రతి కోణాన్ని పరిశీలించాలని, నిందితుడిని వీలైనంత త్వరగా అరెస్టు చేయాలని దర్యాప్తు బృందాలను ఆదేశించారు. నిందితుడి కోసం ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అతడు రాష్ట్ర సరిహద్దులు దాటకుండా అన్ని జిల్లాలకు అప్రమత్తత సూచనలు జారీ చేసినట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, ఈ దారుణ ఘటనతో మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ షాబాద్-కంది ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. నిందితుడిని ఆలస్యం చేయకుండా పట్టుకోకపోతే మరిన్ని ప్రాణాలు తీసే ప్రమాదం ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఆందోళనకారులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. రాజ్‌కుమార్ ఏడేళ్ల క్రితం సరితను ప్రేమించి వివాహం చేసుకున్నట్లు సమాచారం. అయితే పోక్సో కేసు నమోదైన తర్వాత అతడి ప్రవర్తనలో తీవ్ర మార్పు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. కేసు నుంచి బయటపడలేనన్న భావనతో పాటు తనపై ఫిర్యాదు చేసిన కుటుంబంపై పెంచుకున్న కక్ష చివరకు ఈ ఘోర హత్యలకు దారితీసినట్లు ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే హత్యలకు దారి తీసిన పూర్తి కారణాలు, ముందస్తు ప్రణాళిక, నిందితుడి కదలికలపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. ఒకే రాత్రిలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, అందులో ఇద్దరు చిన్నారులు ఉండడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. నిందితుడి కోసం పోలీసుల ముమ్మర గాలింపు కొనసాగుతుండగా, ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. షాబాద్‌లో చోటుచేసుకున్న ఈ సామూహిక హత్యల ఘటన రాష్ట్రంలో ఇటీవల కాలంలో జరిగిన అత్యంత దారుణ నేరాల్లో ఒకటిగా నిలిచింది.





# 117 సీట్లు కాదు.. కాంగ్రెస్‌కు 7 సీట్లు కూడా రావు.!

మొదటిపేజీ తరువాయి

తీసుకున్న నిర్ణయాల వల్ల ఏర్పడిన కరువని కేటీఆర్ విమర్శించారు. కన్నెపల్లి వద్ద లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. భద్రాచలం మునిగిపోతుందనే కారణంతో నీటిని ఎత్తిపోకుండా ఉండటం అర్థరహితమని వ్యాఖ్యానించారు. 2022లో గోదావరిలో భారీ వరదలు వచ్చినప్పటికీ మేడిగడ్డకు, భద్రాచలానికి ఎలాంటి నష్టం జరగలేదని గుర్తుచేశారు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ కక్షలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌పై కోపం ఉంటే కేసులు పెట్టాలని, విమర్శించాలని, కానీ రైతులపై ప్రతీకారం తీర్చుకోవద్దని కేటీఆర్ అన్నారు. రైతులను ఎండబెట్టి ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలను కూడా ఆయన ఖండించారు. సీఎం ఒకవైపు సర్వేలు నిర్వహిస్తూనే మరోవైపు 117 స్థానాలు గెలుస్తామని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. తమకు అందిన సమాచారం ప్రకారం సీఎం నిర్వహించిన సర్వేల్లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు 78కిపైగా స్థానాలు వస్తాయని తేలిందన్నారు. మరో 4 సర్వేల్లో కూడా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని నివేదికలు వచ్చాయని పేర్కొన్నారు. హరీశ్ రావుపై తరచూ వస్తున్న పుకార్లను కేటీఆర్ ఖండించారు. హరీశ్ రావు నికార్సైన నాయకుడని, కేసీఆర్ తయారు చేసిన సైనికుడని కొనియాడారు. పార్టీ మార్పుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదని, ఆయన ఇప్పటికే పలుమార్లు పార్టీలు మారారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తన పార్టీ ఖాతాలో ఉన్న నిధుల నుంచి ఆర్థిక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కాంగ్రెస్ పాత్రపై కూడా విమర్శలు గుప్పించారు. చివరగా ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌కు 117 స్థానాలు కాదు, ఏకంగా 7 స్థానాలు కూడా రావని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్..

మొదటిపేజీ తరువాయి

గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డితో కలిసి పాల్గొన్న ఆయన తెలంగాణలో అమలవుతున్న రైల్వే అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా మాట్లాడారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను చెన్నై, బెంగళూరుతో అనుసంధానించే బుల్లెట్ ట్రైన్ ప్రణాళికపై చేసిన ప్రకటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దేశంలో ఆధునిక రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రైల్వేలను కేవలం ప్రయాణ సాధనంగా కాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అధునాతన సాంకేతికత, ప్రపంచ స్థాయి ప్రమాణాలు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వివరించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాలను కలుపుతూ బుల్లెట్ ట్రైన్ కారిడార్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని వెల్లడించారు. దక్షిణ భారతదేశంలో పారిశ్రామిక, ఐటీ, విద్యా, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. వేగవంతమైన రైలు సేవలు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు కూడా మరింత వేగం పుంజుకుంటాయని తెలిపారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరిస్తూ రైల్వే బడ్జెట్‌పై కీలక వివరాలు వెల్లడించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్‌గా కేవలం రూ.880 కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికే దాదాపు రూ.5 వేల కోట్ల మేర రైల్వే ప్రాజెక్టులపై ఖర్చు చేస్తోందని చెప్పారు. గతంతో పోలిస్తే రైల్వే రంగంలో పెట్టుబడులు ఎన్నో రెట్లు పెరిగాయని, ఈ నిధులతో కొత్త ప్రాజెక్టులు, లైన్ డబ్లింగ్, విద్యుదీకరణ, స్టేషన్‌ల ఆధునికీకరణ, భద్రతా చర్యలు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఆధునిక ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విశాలమైన వెయిటింగ్ హాల్స్, అత్యాధునిక ప్లాట్‌ఫారాలు, మెరుగైన ఫుడ్ కోర్టులు, డిజిటల్ సమాచార వ్యవస్థలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, పార్కింగ్ సౌకర్యాలు, దివ్యాంగులకు అనుకూల వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ స్టేషన్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత దక్షిణ మధ్య రైల్వేలో ఒక కీలక కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ పునరాభివృద్ధి కార్యక్రమం గురించి కూడా ఆయన వివరించారు. మొత్తం 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, అందులో ఇప్పటికే 260 స్టేషన్ల పనులు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన స్టేషన్లలో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రయాణికులకు విమానాశ్రయ స్థాయి సౌకర్యాలు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

తెలంగాణలో కూడా రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు కేంద్రం నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు. ఈ స్టేషన్లలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ సేవలు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

# ఆదమరిస్తే ప్రమాదమే: రక్షణ గోడ లేని కాలువ వంతెన

- **పోతంగల్ మండల కేంద్రం వద్ద మూలమలుపులో పొంచి ఉన్న మృత్యుఘాట్**
- **సంబంధిత శాఖ అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్న వైనం**

**నిజామాబాద్ పోతంగల్, జూలై 11 (డిడి9 వార్త);**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం నుంచి బీర్కూర్, బోధన్ వెళ్లే చౌరస్తా ప్రధాన రహదారి మూలమలుపు వద్ద ఉన్న కాలువ వంతెనకు రక్షణ గోడ లేకపోవడంతో వాహన దారులకు నరకం కనిపిస్తోంది. ఒక్క క్షణం ఆద మరిస్తే ప్రమాదం తప్పదనే పరిస్థితి నెలకొంది.

**ప్రాణాలతో చెలగాటం**

ప్రధాన రహదారి పక్కనే లోతైన కాలువ ఉండగా వంతెనకు ఇరువైపులా పారాఫెట్ వాల్, రక్షణ గోడ లేకపోవడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. మూలమ లుపు కావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించవు. రాత్రి వేళల్లో, వర్షం పడేటప్పుడు పరిస్థితి మరింత దారుణం. కొత్త వాహనదారు లకు కాలువ ఉన్న విషయం తెలియక నేరుగా కాలువలోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది.

**నిత్యం రద్దీ, నిత్యం భయం**

బీర్కూర్, బోధన్, నిజామాబాద్ వెళ్లే వందలాది వాహనాలు ఈ చౌరస్తా మీదుగానే రాకపోకలు సాగిస్తాయి. ఆటోలు, బైకులు, కార్లు, స్కూల్ బస్సులు, లారీలు నిత్యం తిరుగుతున్నా కనీసం ప్రమాద సూచిక బోర్డు కూడా సరిగ్గా లేదు. వర్షాకాలంలో కాలువ పొంగితే పరిస్థితి ఊహించలే మని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

ఏళ్లుగా ఈ సమస్య ఉన్నా ఆర్&బీ, ఇరిగేషన్ శాఖ అధికారులు కదలడం లేదని ప్రజలు మండి పడుతున్నారు. గతంలో చిన్నపాటి ప్రమాదాలు జరిగినా పెద్ద ప్రాణనష్టం జరిగే వరకు పట్టించు కోరా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

**వాహనదారుల ఆవేదన**

వెంటనే కాలువ వంతెనకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మించాలని, రేడియం రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణనష్టం జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.





# ఓటరు జాబితా సవరణపై నిర్లక్ష్యం వద్దు: తహసీల్దార్ విట్టల్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 11(డీడీ9 వార్త) :**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోధన్ తహసీల్దార్ విట్టల్ పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఎన్నికల సంఘం అందించిన ఎస్ఐఆర్ ఫారాలను ఓటర్లు పూర్తి వివరాలతో నింపి, గడువులోగా అధి కారులకు అందజేయాలని సూచించారు. సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే, ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించబడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యం వల్ల భవిష్యత్తులో ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి రా కూడదని హెచ్చరించారు. ప్రస్తుతం బోధన్ పరిధిలో 45 శాతం దరఖాస్తులు మాత్రమే అందాయని, ఇంకా 55 శాతం ఫారాలు



రావాల్సి ఉందని తహసీల్దార్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సులభంగా ఫారాలు సమర్పించేందుకు వీలుగా ప్రతి రేషన్ దుకాణం వద్ద ప్రత్యేక ఎన్యుమరేటర్లను అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రభుత్వ సిబ్బంది చొరవ చూపి, ప్రజల్లో చైతన్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేలా సహకరించాలని ఆయన కోరారు.



# దుబ్బలో మహిళ మెడలో గొలుసు చోరీ

- **ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీ**

**నిజామాబాద్ జిల్లా జూలై 11(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టౌన్3 పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దుబ్బ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళ మెడలోని మంగళసూత్రంతో పాటు కమ్మలను అపహరించిన ఘటనపై పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితురాలితో మాట్లాడి వివరాలు సేకరించిన అనంతరం దర్యాప్తు అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. ఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను తక్షణమే పరిశీలించి, సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలను గుర్తించాలని ఆయన ఆదేశించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించిన కమిషనర్, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్, ఏసీపీ ప్రకాష్, టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్, టౌన్3 ఎస్ఐ హరిబాబు తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ఓటరు నమోదు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 11(డీడీ9 వార్త) :**

సమగ్ర ఓటరు ప్రక్రియలో భాగంగా ప్రతి గ్రామంలోని ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా, బిఎల్ఏ2లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంధర్నా రవి పిలుపునిచ్చారు. సాలూర మండల కేంద్రంలోని రైతు వేదికలో పార్టీ బిఎల్ఏ2లతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి దిశానిర్దేశం మేరకు ఓటరు జాబితా సవరణలో పార్టీ ప్రతినిధులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఓ లతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి అల్లే రమేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కొప్పర్తి సతీష్, ఫతేపూర్ సర్పంచ్ షేక్ నూర్, సీనియర్ నాయకులు ఇల్తేపు శంకర్, జిల్లా కార్యదర్శి ఖాజాపూర్ అశోక్, నాయకులు శీనన్న, డిస్కో సాయిలు, సోక్కం రవి, కుమ్మన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, బిఎల్ఏ2లు పాల్గొన్నారు.



# సాలూరలో ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక కేంద్రం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 11(డీడీ9 వార్త) :**

సాలూర మండల కేంద్రంలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా, లోపాలు లేకుండా తయారు చేసేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బూత్ లెవల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఓటర్ల దరఖాస్తులను స్వీకరించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, వివరాల సవరణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, జాబితాలో ఏవైనా తప్పులుంటే సరిదిద్దుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కమ్మర్ పల్లి ఐటీఐలో 13న అప్రెంటిస్ షిప్ మేళా

**నిజామాబాద్ జిల్లా జూలై 11(డీడీ9 వార్త) :**

కమ్మర్ పల్లి మండలం బాషీరాబాద్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 13న ప్రధానమంత్రి అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు మహీంద్రా అండ్ మహీంద్రా జహీరాబాద్ సంస్థతో పాటు హైదరాబాద్‌లోని ప్రీమియర్ ఎనర్జీస్ మరియు ఇతర స్థానిక పరిశ్రమల ప్రతినిధులు హాజరై అప్రెంటిస్ షిప్ అవకాశాలను కల్పించనున్నారని పేర్కొన్నారు. ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు, ప్రస్తుతం కోర్సు పూర్తి చేసుకుంటున్న శిక్షణార్థులు మరియు నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో పాటు ఒక సెట్ జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు మరింత సమాచారం కోసం 9491566890 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.




# భవానిపేట్‌లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 11(డీడీ9 వార్త) :**

బోధన్ మండలం భవానిపేట్ గ్రామంలో ప్రియునిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, ఉద్యాన మరియు వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలతో ఆయిల్ పామ్ సాగు లాభసాటిగా మారడంతో, స్థానిక రైతులు సాగును విస్తరించేందుకు ఆసక్తి చూపుతున్నారు. గత నాలుగు ఏళ్లుగా 7.50 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తూ మెరుగైన దిగుబడులు సాధిస్తున్న రైతు పల్లెంపాటి కిరణ్ బాబు, ఈరోజు మరో 5.50 ఎకరాల్లో మొక్కలు నాటారు. ఇదే స్ఫూర్తితో గొడవర్తి శ్రీనివాస్ 5.50 ఎకరాల్లో, నరసరాజు 7 ఎకరాల్లో, బలుసు శ్రీనివాస్ 2.50 ఎకరాల్లో కొత్తగా మొక్కలు నాటారు. ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందని, రైతులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ బొబ్బ శ్రీనివాస్ రావు, ఉద్యాన శాఖ హెచ్ఈఓ అసర్, ప్రియునిక్ కంపెనీ జిల్లా మేనేజర్ సాయి కిరణ్, క్లస్టర్ అధికారులు సంపత్, అమూల్, శ్రీనివాస్, ఆంజనేయులు, సుబ్బారావు, ఎల్లారావు, రంగారావు, కిరణ్ బాబు రైతులు పాల్గొన్నారు.





# నూతనంగా ఎన్నికైన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి

- **శాలువాతో సత్కరించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**తాడ్వాయి మండలం (డిడి9 వార్త)**

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ప్రతీ ఒక్కరూ నూతన అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామికీ సహకరించాలి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం రోజున నూతనంగా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి ఎన్నికైన సందర్భంగా వారినీ శాలువాతో సత్కరించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాలపు అనంత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ , నూతనంగా ఎన్నికైన మంకిడి నరసింహ స్వామి కీ ప్రతీ ఒక్కరూ సహకరించాలని , అందరూ సమన్వయంతో పార్టీ కోసం పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ర కోల తిరుపతి , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , మాజీ ఎంపీటీసీ ఇర్సవడ్ల నారాయణ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి , మండల నాయకులు సాదు చక్రపాణి , మంకిడి ప్రశాంత్ , జంగా వెంకటేష్ , గండికోట నారాయణ , ఆలకుంట కృష్ణ , తదితర నాయకులు పాల్గొన్నారు



# బోధన్ చేనేత సంఘం అధ్యక్షుడిగా లోల శంకర్

**బోధన్, నిజామాబాద్ జిల్లా జూలై 11(డీడీ9 వార్త) :**

బోధన్ డివిజన్ చేనేత సహకార కార్మిక సంఘం ఎన్నికలు శుక్రవారం ఉత్కంఠభరితంగా ముగిశాయి. డైరెక్టర్ పదవుల కోసం జరిగిన పోలింగ్‌లో సభ్యులు తమ ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. అనంతరం వెలువడిన ఫలితాల్లో అధ్యక్షుడిగా లోల శంకర్, ఉపాధ్యక్షుడిగా మొత్కూర్ నారాయణ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పత్తి గంగారాం, మొత్కూర్ లక్ష్మణ్, శ్యామ్ సుందర్, మొత్కూర్ సాయిలు, తాటిపాముల విజయ్, మొత్కూర్ కళావతి, లక్ష్మి విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, సంఘ సభ్యులు అభినందించారు. చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నూతన కమిటీ సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగియడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

# బి ఆర్ ఎస్ కార్యకర్తలు సర్ సర్వేలో చురుకుగా పని చేయాలి

**నిజామాబాద్ కోటగిరి/ జూలై 11/(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ కార్యకర్తలు సర్ సర్వేలో చురుకుగా పాల్గొనాలి అని కోటగిరి మండలం బి ఆర్ ఎస్ నాయకులు మోరే కిషన్ తేల రవికుమార్ పిలుపునిచ్చారు శనివారం కోటగిరి మండల కేంద్రంలోని వివిధ బూతులలో సర్ సర్వేలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు సర్వే పారాలను అందించారు పూర్తిచేసిన సర్వే పారాలను బిఎల్ఓ లకు అందించారు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే పారాలను పంపిణీ చేయడంతో పాటు వాటిని పూర్తి చేయడం పట్ల అవగాహన కలిగించాలి అని సూచించారు సర్ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలు తీసు




కోవాలి అన్నారు పార్టీ బూతుల వారిగా కేటాయించిన బిఎల్ఏలు తప్పనిసరిగా రోజువారి సర్వేలో భాగస్వాములు కావాలి అని అన్నారు విఠలేశ్వర ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సర్వేను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు వడ్ల ఉమాకాంత్ గంగా ప్రసాద్ గౌడ్ యోగేష్ మంగలి విట్టల్ సందీప్ మంజునాథ్ మాస్కుల దత్తు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కాలేశ్వరం జలాలతో నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలి

**నిజామాబాద్ కోటగిరి/ జూలై 11/(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాలేశ్వరం గోదావరి జలాలతో తక్షణమే నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో పదేపదే అబద్ధాలను చెబుతూ నిజాలను చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాలేశ్వరం కాదు కూలేశ్వరం అని విమర్శలు చేసినప్పుడే ఆ పార్టీ కాలేశ్వరంపై ఇంత కక్షపూరితంగా ఉందో అర్థమైంది అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుని ప్రారంభించి గోదావరి జలాలను ఎత్తిపోస్తే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది అని ఆయన అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుని ప్రారంభిస్తే కెసిఆర్ కు ఆ ఘనత దక్కుతుంది అని కాంగ్రెస్ కాలేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారాలు చేస్తుంది అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్ కేటీఆర్ పైన కక్ష ఉంటే తమ అందరి పైన కేసులు పెట్టుకోవాలి అని రైతులను మాత్రం ఇబ్బందులకు గురి చేయవద్దు అని విన్నవించారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడవద్దన్నారు ఇప్పటికే వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే గోదావరి జలాలను వినియోగించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని మండిపడ్డారు .కాలేశ్వరం ప్రాజెక్ట్ దేశం గర్వించదగ్గ ప్రాజెక్టు అని గతంలో మంత్రి హోదాలో సభాపతి హోదాలో పోచారం శ్రీనివాసరెడ్డి అనేక పర్యాయాలు ప్రశంసించడం జరిగింది..తక్షణమే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాలేశ్వరం ప్రాజెక్టు పై నోరు విప్పి గోదావరి జలాలతో నిజాంసాగర్ ప్రాజెక్టును నింపాలి అని డిమాండ్ చేశారు. గతంలో నియోజకవర్గ రైతులను కాలేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు తీసుకొని వెళ్లి గొప్పలు చెప్పిన పోచారం శ్రీనివాసరెడ్డి ఇప్పుడు పార్టీ మారగానే ప్రాధాన్యత మారిందా అని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ సలహాదారునిగా పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ సలహాలు ఇస్తున్నారో జవాబు చెప్పాలి అని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో సాగునీటి కోసం రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళనలకు సిద్ధం కానున్నాయి అని స్పష్టం చేశారు. వారం రోజుల్లో బాన్సువాడ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతుల పంటలు ఎండుతున్నాయి అని తక్షణమే గోదావరి జలాలతో నిజాంసాగర్ ను నింపి రైతులను కాపాడాలి అని లేనట్లయితే రోడ్డెక్కి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి నార్ల రత్నకుమార్ మోర్ కిషన్ తేల రవికుమార్ సూధం నవీన్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ ఫరూక్ వర్ని మండల నాయకులు జంగం చిన్న గంగప్ప దాసు కోటగిరి మండల నాయకులు గంగా ప్రసాద్ గౌడ్ అరవింద్ బాబు పటేల్ కమ్మరి విజయ్ సందీప్ జలాల్ వడ్ల ఉమాకాంత్ యోగేష్ మంజునాథ్ సాయిలు మాస్కుల దత్తు శివ పత్తి గజేందర్ మేత్రి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు





# ములుగు జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సన్మానం

**డీ డీ 9, వార్త ములుగు**

వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన అన్నబోయిన రాజు ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న ముదిరాజ్ పాల్గొన్నారు. మహాసభ ఆధ్వర్యంలో అన్నబోయిన రాజు ను పూల గుచ్చం మరియు శాలువాతో సన్మానం చేశారు. రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ యువత ఏ పార్టీలో సరే పోటీలో ముందుండి అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రామప్ప సొసైటీ చైర్మన్ డోలు రమేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు సురేష్ ముదిరాజ్, మహాసభ జిల్లా నాయకులు మంద రమేష్, ముదిరాజ్ అన్న బోయిన శ్రావణ్ ముదిరాజ్, సాదా రవీందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి..

- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.జూలై 11(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,అశ్వాపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స, మందుల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఎంపీడీవో, ఎమ్మార్వో, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, జిల్లా ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అస్వస్థతకు గురైన కార్మికులను పరామర్శించిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.

**మణుగూరు.జూలై 11(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి.విధి నిర్వహణలో శనివారం తొలి షిఫ్ట్‌లో స్వల్ప అస్వస్థతకు గురై స్థానిక సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రకాశం ఖని ఓపెన్‌కాస్ట్ 2కు చెందిన జనరల్ అసిస్టెంట్ కార్మికుడు కుమార్, కొండాపురం భూగర్భ గనికి చెందిన జనరల్ అసిస్టెంట్ కార్మికుడు వెంకన్నలను మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు పరామర్శించారు.

కార్మికుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, అస్వస్థతకు గల కారణాలపై వైద్యులతో చర్చించారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించి, పూర్తిగా కోలుకునే వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను ఆయన కోరారు.అనంతరం ఆసుపత్రి వార్డుల్లో చికిత్స పొందుతున్న ఇతర రోగులను కూడా ఆయన పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవల నాణ్యత, సౌకర్యాలపై ఆరా తీశారు. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం సింగరేణి యాజమాన్యం ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చిరుత వెంకటేశ్వర్లు, గుగులోత్ రమేష్ నాయక్, వివేక్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# 17న సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

- **సులభ్ కర్మచారి కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణం చెల్లించాలి.**

**డిడి9వార్త / రామగుండం జులై 12:**

ఈరోజు గోదావరిఖని లోని ఐ.ఎఫ్.టి యు కార్యాలయంలో సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు ) డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డి. బ్రహ్మానందం సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 ల మరుగుదొడ్లను సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థకు అప్పగించి కోట్ల రూపాయలు ఇచ్చి మెంటనెన్స్ చేపిస్తుంది. ఈ మరుగుదొడ్ల లో పనిచేసే కర్మ చారి కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా సింగరేణి యాజమాన్యం, సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ వేతనాలు చెల్లించడం లేదు. వేతనాలు లేకపోవడంతోని ఈ మరుగుదొడ్లలో పనిచేసే కార్మికులు అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు నిత్యావసర వస్తువు లేక పస్తులు ఉండే ప్రమాదం ఏర్పడింది, కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారు. సమాజంలో ఎవరూ చేయలేనటువంటి పనిచేసి అతి తక్కువ వేతనాలతో పని చేసి జీవిస్తున్న కర్మచారి కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలల వేతనాలు చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గం అని అన్నారు. అదేవిధంగా చట్టపరంగా రావాల్సిన ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్, బోనస్, కార్మికులకు అమలు చేయడం లేదు. మాది స్వచ్ఛంద సంస్థ కనుక మేము ఈ కార్మికులకు ఈఎస్ఐ చట్టం, ఈపీఎఫ్ చట్టం, బోనస్ చట్టం, అమలు చేయమని సులభ్ సంస్థ మొండికేస్తుంది. అలాగే 32 నెలలుగా ఈ కార్మికులకు రావాల్సిన ఏరియర్స్(డి .ఏ ) సింగరేణి యాజమాన్యం ఇవ్వడంలేదు. జీ.వో. ప్రకారం కర్మ చారి వేతనాలు కూడా అమలు చేయడం లేదు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉంది గనుక మేము డి ఏ ఇవ్వలేమని సింగరేణి యాజమాన్యం తెగేసి చెప్పింది. కార్మికులకు రావలసిన హక్కులతో హైకోర్టుకు ఏమి సంబంధం అని అన్నారు. సులో ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ కర్మచారి కార్మికుల కు రావలసిన చట్టబద్ధహక్కులు అమలు చేయకుండా అడ్డుపడుతుంది దీనివల్ల కార్మికుల శ్రమ వృధా అవుతుంది. దోపిడికి గురవుతున్నారు ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తక్షణమే పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలి 32 నెలలుగా పెండింగ్ ఉన్న డి ఏ ను విడుదల చేయాలి ఈఎస్ఐ ఈపీఎఫ్, బోనస్, అమలు చేయాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు ) డిమాండ్ చేస్తూ ఈనెల 17న కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్ణయించడం జరిగింది ఈ నీ ముట్టడి కార్యక్రమంలో సులభ్ ర్మచారి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ ఏ వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఈ. నరేష్, భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ.ఎఫ్.టి.యు) జిల్లా అధ్యక్షులు, సులభ్ ర్మచారి కార్మికులు కోట వెంకన్న, రామారావు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

- **రాయల వీరాంజనేయులకు రూ.4.50 లక్షల ఎల్ఓసీ (LOC) అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.జూలై 11(డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, బూర్గంపాడు మండలం సారపాక భాస్కర్‌నగర్‌కు చెందిన రాయల వీరాంజనేయులుకు వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ.4,50,000 (నాలుగు లక్షల యాభై వేల) ఎల్‌ఓసీ (Letter of Credit) ను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్య చికిత్సకు దూరం కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్‌ఓసీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరవేయడమే తమ లక్ష్యమని, ప్రజల సేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు పలువురు స్థానికులు పాల్గొన్నారు.





# ఓటర్ జాబితా సవరణ లో బీల్ వో లదే కీలక పాత్ర

- **గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ ల పనితీరు భేష్**
- **వివిధ గ్రామాల్లో పర్యటించిన ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాడిశ నాగ రమేష్**

**మంగపేట జూలై 11డీడీ 9 వార్త**

బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్) ఓటు సవరణ కార్యక్రమంలో భాగం గా మంగపేట మండలం లో ని కొత్త మల్లూరు నర్సాయి గూడెం,పూరేడు పల్లి మరియు బాలన్నగూడెం గ్రామపంచాయతీ కి చెందిన గొత్తి కోయగూడెం కు చెందిన ప్రాజెక్ట్ నగర్ గ్రామాల్లో పర్యటించారు.స్థానిక నాయకులు మరియు పార్టీ కి చెందిన బీఎల్ఏ లతో కలిసి ఓటు సవరణ కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా పార్టీ నాయకులు బాడిశ నాగ రమేష్ పర్యవేక్షించారు.అనంతరం స్థానిక బి ఎల్ ఓ లతో ఓట్లు ఎంతవరకు డిజిటలైజేషన్ అయ్యాయో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు సవరణ లో పార్టీ కి చెందిన బూత్ స్థాయి ఏజెంట్ లు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.అలాగే డిజిటల్ ప్రక్రియ గురించి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఓటరు సవరణ కార్యక్రమం నకు తక్కువ సమయం ఉన్నందున ఇంకా ఎవరైనా నమోదు చేసుకొని వాళ్ళువుంటే వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా తెలిపారు .

ఈ కార్యక్రమంలో కొత్త మల్లూరు మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు మునిగల సాంబుల్, బాలన్న గూడెం గ్రామకమిటీ మాజీ అధ్యక్షులు పొదెం రాంబాబు,నర్సాయి గూడెం గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు జవ్వాజి ముసలయ్య,పూరేడు పల్లి గ్రామకమిటీ అధ్యక్షుడు కొప్పుల మాణిక్యం,నాయకులు చింతా గోపాల్,ఆదిరెడ్డి ,యాళం శ్రీను,పాయం సుధాకర్,జనగం చొక్కారావు,గుండారపు పూర్ణ, పొన్నగంటి లక్ష్మణ్, బట్ట నరసింహారావు, మహిళా నాయకురాలు సరిత,కృష్ణవేణి,సావిత్రి, లావణ్య, ఆదిలక్ష్మి, పుష్పవతి, సంతోష్, నవీన్, బన్ను, పుల్లారావు, మహేష్ సోషల్ మీడియా వారియర్ మునిగేలా నరేష్ పాల్గొన్నారు

# భూమి అడవి సహజ వనరుల రక్షణకై ఉద్యమించండి

- **ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్ రావు మోకాశి (ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం)**

**తాడ్వాయి మండలం (డిడి9 వార్త రిపోర్టర్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసులు ఎదుర్కొంటున్న భూమి అడవి సహజ వనరులు దోపిడీకి వ్యతిరేకంగా వాటి రక్షణకై సమస్త ఆదివాసులు సన్నద్ధమై ఉద్యమాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్ రావు మోకాశి పిలుపునిచ్చారు. ములుగు జిల్లా ఎస్.ఎస్ తాడ్వాయి మండలం, మేడారం కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర ఆదివాసి సేన విస్తృతస్థాయి సమావేశాలు జూలై 11, 12 నిర్వహించడం జరుగుతున్నది. ఆదివాసి సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడి సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య వక్తగా హాజరైన ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోవా దౌలత్ రావు మోకాశి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో అనేక సమస్యలు ఆదివాసులు ఎదుర్కొంటున్నారని ప్రత్యేకించి భూమి అడవి సహజ వనరుల దోపిడీ జరుగుతుందని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజ నేతరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లో భాగస్వామ్యం కల్పించవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూ బదలాయింపు నిరోధక LTR చట్టం, అటవీ హక్కుల చట్టం2006, పెసా చట్టం పటిష్ట అమలుకు సేన కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర నాయకులు మడి సాయిబాబు, గుండు శరత్, సోడే వెంకటేశ్వర్లు, పొడెం సమ్మయ్య, రాయిసిడం జంగూ పటేల్, చింత అరుణ, వజ్జ జ్యోతిబసు, ఊకె రవి, ఆలం శ్రీను, కోర్సా నరేష్, కల్తి నరేష్, రామస్వామి, యానక లక్ష్మీనారాయణ, శెట్టిపల్లి శీను, పోలేబోయిన ఆదినారాయణ, కల్తీ మధుసూదన్ రావు, కాక సురేష్, బొల్లి శ్రీనివాస్, మూత లక్ష్మి, కల్తి రమేష్ మరియు అదిలాబాద్,అసిఫాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- విద్యార్థులు లక్ష్యంతో చదివి ఆదర్శ పౌరులుగా ఎదగాలి: ఏసీపీ మడత రమేష్
- మంథని గురుకుల పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం
- పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ, క్రమశిక్షణ ఎంతో అవసరం
- సామాజిక మాధ్యమాల దుర్వినియోగం, ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు సూచించిన ఏసీపీ

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సూచించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం మంథని గురుకుల పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ.... పిల్లలను సరైన మార్గంలో తీర్చిదిద్దే బాధ్యత కేవలం పోలీసులు, ఉపాధ్యాయులు లేదా వైద్యులదే కాదని, తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. పిల్లల వ్యక్తిత్వ నిర్మాణం కుటుంబంలోనే ప్రారంభమవుతుందని, చిన్నప్పటి నుంచే మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చాలని సూచించారు.



కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను మందలిస్తే ఇంటి నుంచి వెళ్లిపోతారేమో లేదా అఘాయిత్యాలకు పాల్పడతారేమోననే భయంతో వెనుకడుగు వేస్తున్నారని, అలాంటి బెదిరింపులకు భయపడకుండా ప్రేమతో పాటు క్రమశిక్షణతో పిల్లలను సరైన మార్గంలో నడిపించాలని సూచించారు. ప్రతిరోజూ పిల్లలతో మాట్లాడుతూ వారి స్నేహితుల వర్గం, మొబైల్ ఫోన్ వినియోగం, సామాజిక మాధ్యమాల వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాల అలవాటు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే వినియోగించాలని, అధిక వినియోగం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతో పాటు మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.

ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ వెల్లడించవద్దని, అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదువుకుని సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# ఈనెల 17న సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడికి ఐఎఫ్‌టీయూ పిలుపు

- సులభ్ కర్మచారి కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్
- 32 నెలల డీఏ బకాయిలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ అమలు చేయాలని డిమాండ్
- కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు కాలరాస్తున్నారని సింగరేణి, సులభ్ సంస్థలపై విమర్శలు
- కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపు

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

సింగరేణి వ్యాప్తంగా సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కర్మచారి కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేసింది. ఈ నెల 17న కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

శనివారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో నిర్వహించిన సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం మాట్లాడుతూ..., సింగరేణి యాజమాన్యం సుమారు 200 మరుగుదొడ్ల నిర్వహణను సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్‌కు అప్పగించి కోట్ల రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ, అక్కడ పనిచేస్తున్న కర్మచారి కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు.

వేతనాలు అందక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాల పోషణ కూడా భారంగా మారిందన్నారు. సమాజంలో అత్యంత క్లిష్టమైన పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం అమానుషమని విమర్శించారు.

కార్మికులకు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ వంటి సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. అలాగే 32 నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఏ (ఏరియర్స్)ను విడుదల చేయకుండా హైకోర్టు కేసును సాకుగా చూపడం సరికాదన్నారు. కార్మికుల హక్కులకు కోర్టు కేసులతో సంబంధం లేదని, ప్రభుత్వం నిర్ణయించిన జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సింగరేణి యాజమాన్యం, సులభ్ సంస్థ తక్షణమే మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు 32 నెలల డీఏ బకాయిలు విడుదల చేసి, ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ వంటి చట్టబద్ధ హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. అశోక్, భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ. నరేష్, కార్మిక నాయకులు కోట వెంకన్న, రామారావు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యపురం రైతులకు ఊరట

**జనగామ జులై 11(డిడి 9వార్త )బ్యూరో**

లింగాల ఘనపూర్ మండల పరిధిలోని మాణిక్యపురం గ్రామంలో ఓవర్‌లోడ్ కారణంగా విద్యుత్ మోటార్లు కాలిపోతుండటంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతో రెండు 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయి. శనివారం గ్రామ సర్పంచ్ చౌధారపల్లి విజయభాస్కర్ నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ప్రారంభించారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గ్రామ ప్రజలు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# గోదావరిఖని బస్టాండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

- ప్రయాణికులు, ఆటో డ్రైవర్లకు అన్ని వసతులతో ఆధునిక బస్టాండ్ నిర్మాణమే లక్ష్యం
- మంచినీరు, వాష్‌రూమ్స్, ఆటో స్టాండ్, ఫుట్‌పాత్‌ల ఏర్పాటుకు ఆదేశాలు
- ప్రయాణికులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచన
- మేయర్, డిప్యూటీ మేయర్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

గోదావరిఖని బస్టాండ్‌ను ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా, ఆధునిక వసతులతో తీర్చిదిద్దేందుకు చేపట్టనున్న అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం పరిశీలించారు.

ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులు, ఆటో డ్రైవర్లకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆధునిక ప్లాట్‌ఫారమ్‌లు, ప్రత్యేక ఆటో స్టాండ్, ఆటో డ్రైవర్లకు విశ్రాంతి సౌకర్యాలు, తాగునీటి సదుపాయం, వాష్‌రూమ్స్, ఫుట్‌పాత్‌లు, పరిశుభ్రతతో పాటు ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు.

బస్టాండ్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. గోదావరిఖని పట్టణానికి తగిన ప్రమాణాలతో బస్టాండ్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గోల్డెన్ అవర్'లో చికిత్స అందితే ప్రాణాలు కాపాడొచ్చు

- ట్రామా కేర్‌పై మెడికవర్ వైద్యుల అవగాహన సదస్సు
- గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో అత్యవసర వైద్యంపై అవగాహన కార్యక్రమం
- రోడ్డు ప్రమాద బాధితులను గంటలోపు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలని సూచన
- ప్రాథమిక చికిత్స, అత్యవసర వైద్యంపై నిపుణుల వివరణ

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను ప్రమాదం జరిగిన తొలి గంటలోపే (గోల్డెన్ అవర్) సమీపంలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు తెలిపారు.

శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ట్రామా కేర్ (అత్యవసర వైద్యం)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ దిలీప్ రెడ్డి, కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు ప్రాథమిక చికిత్స అందించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ప్రమాదం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా అన్ని వైద్య విభాగాలు అందుబాటులో ఉన్న మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలిస్తే, అవసరమైన పరీక్షలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటంతో బాధితులకు సమగ్ర చికిత్స అందించి ప్రాణాలను కాపాడడం సులభమవుతుందని తెలిపారు. అనంతరం క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ సత్యనారాయణ, అనస్థీషియా నిపుణుడు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ట్రామా కేర్‌లో అనుసరించాల్సిన విధానాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, సకాలంలో వైద్యం అందించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సదస్సులో జర్నలిస్టులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ట్రామా కేర్‌కు సంబంధించిన పలు సందేహాలను వైద్య నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు.




# శారదానగర్ అభివృద్ధి ఎమ్మెల్యేకు కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ వినతులు

- గణేష్ మండపం కోసం సింగరేణి ఖాళీ స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు వినతి
- శారద నగర్ ఎంట్రెన్స్ లో గల కమాన్ తొలగించి రహదారిని వెడల్పు చేయాలని సింగరేణి జీఎం కు లేఖ
- ప్రజల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని కోరిన కార్పొరేటర్

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

శారదానగర్ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ రెండు వేర్వేరు వినతి పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. గణేష్ మండపం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను కోరగా, శారద నగర్ కమాన్ తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని సింగరేణి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

గణేష్ మండపం ఏర్పాటుకు సంబంధించి ఎమ్మెల్యేకు సమర్పించిన వినతిపత్రంలో, శారదానగర్‌లో గత అనేక సంవత్సరాలుగా గణేష్ మండపం ఏర్పాటు చేస్తున్న స్థలం రోడ్డు విస్తరణ పనుల కారణంగా తొలగించబడిందని పేర్కొన్నారు. దీంతో ఈ ఏడాది నుంచి మండపం ఏర్పాటు చేసేందుకు స్థలం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శారదానగర్ సమీపంలోని సింగరేణి కాంపౌండ్‌లో ఖాళీగా ఉన్న స్థలాన్ని గణేష్ మండపం కోసం కేటాయించేలా సింగరేణి ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను కోరారు.

అదేవిధంగా శారదానగర్ ప్రధాన రహదారిలో ఉన్న మెయిన్ ఎంట్రెన్స్ కుమార్ తొలగించి తొలగించి రోడ్డు యాక్సిడెంట్లు జరగకుండా రోడ్డు వెడల్పు చేసి అతిపెద్ద కమాన్ ను ఏర్పాటు చేయాలని మరో వినతి పత్రం సమర్పించారు. శారద నగర్ ఎంట్రన్స్ లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జీడీకే-1 సింగరేణి జనరల్ మేనేజర్‌తో సమన్వయం చేసి శారద నగర్ రహదారిని అలాగే గణేష్ మండపం ఏర్పాటుకు శాశ్వత స్థలం కేటాయించాలని సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే చొరవ చూపాలని కార్పొరేటర్ సాగి సంతోష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.



# జ్యోతి గాంధీ స్మారక పురస్కారం కీసుపిట్ట స్వప్నకుఒడిదుడుకులను అధిగమించి విజేతగా నిలిచిన మహిళకు ఘన సన్మానం

- జ్యోతి గాంధీ 5వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పురస్కార ప్రదానోత్సవం
- సామాన్య మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచే సత్కారాలు అభినందనీయం
- గాంధీగిరి వార్తలతో ప్రజలకు, అధికారులకు వారధిగా దయానంద్ గాంధీ సేవలు

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, అడ్డంకులను అధిగమించి విజేతగా నిలిచిన మహిళామణిని జ్యోతి గాంధీ స్మారక పురస్కారానికి ఎంపిక చేయడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. జ్యోతి గాంధీ 5వ వర్ధంతిని పురస్కరించుకొని జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని తిలక్‌నగర్‌లోని గణేష్ ఫంక్షన్ హాల్‌లో పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, నాగార్జున స్టడీ సర్కిల్ నిర్వాహకురాలిగా, సేక్రెడ్ హార్ట్ స్కూల్ ఉపాధ్యాయినిగా జ్యోతి గాంధీ విద్యాభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు. ఆమె స్మారకంగా జీవితంలో కష్టాలను అధిగమించి విజయం సాధించిన మహిళలను గుర్తించి సత్కరించడం ద్వారా వారికి మరింత ఆత్మస్థైర్యం, సమాజానికి స్ఫూర్తి లభిస్తుందని అన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో చోటుచేసుకునే ప్రతి అంశాన్ని "గాంధీగిరి" వార్తల ద్వారా క్షణాల్లో ప్రజలకు చేరవేస్తూ, ప్రజలు-ప్రజాప్రతినిధులు-అధికారుల మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టు దయానంద్ గాంధీ సేవలను పలువురు ప్రశంసించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, "పాకెట్ మనీ" కార్యక్రమం ద్వారా దాతల సహకారంతో అవసరార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

గతంలో యాసిడ్ దాడి బాధితురాలు సుజాతకు ఈ పురస్కారం అందించగా, ఈ ఏడాది విపత్కర పరిస్థితులను అధిగమించి లఘు చిత్ర నటిగా గుర్తింపు పొందిన కీసుపిట్ట స్వప్నను జ్యోతి గాంధీ స్మారక పురస్కారానికి ఎంపిక చేశారు. అతిథుల చేతుల మీదుగా ఆమెను శాలువాతో సత్కరించి జ్ఞాపికతో పాటు నగదు బహుమతిని అందజేశారు.

జ్యోతి గాంధీ ఫౌండేషన్ అధ్యక్షుడు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనితా లలిత్ కుమార్, బీజేపీ జాతీయ నాయకులు ఎస్. కుమార్, కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, పెంట రాజేశ్, దామెర శంకర్, నరేష్ వర్మ, అలేఖ్య పటేల్, డాక్టర్ రంగ జ్యోతి, వర్షిణి వరుమణి తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు కబ్జాపై ఎమ్మెల్యేకు వినతి!!

- **పద్మావతి కాలనీ సమస్యపై తక్షణ స్పందన**
- **రోడ్డు ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు**
- **కాలనీ ప్రజల్లో కొత్త ఆశలు**
- **సమస్య పరిష్కారానికి తొలి అడుగు**
- **ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అధ్యక్షులు నాగండ్ల రవికుమార్**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

పద్మావతి కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న రోడ్డు కబ్జా సమస్యకు పరిష్కారం దిశగా ఆశాజనక పరిణామం చోటుచేసుకుంది. కాలనీలో 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు అపార్ట్మెంట్ సమీపం నుంచి ఉంజిల్ వేణుమాధవ్ నివాసం వరకు ఉన్న రోడ్డును కబ్జా చేయడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని పద్మావతి కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నాగండ్ల రవికుమార్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను వివరించిన వెంటనే ఎమ్మెల్యే స్పందించిన తీరు కాలనీ ప్రజల్లో కొత్త ఆశలను నింపింది. ఆలస్యం చేయకుండా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారికి ఫోన్ చేసి వెంటనే పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం ప్రజాప్రతినిధిగా ఆయన బాధ్యతాయుత వైఖరికి నిదర్శనంగా నిలిచింది. ఎన్నోసార్లు వినిపించినా పరిష్కారం కాని సమస్యపై ఈసారి సానుకూల స్పందన రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించి స్పందించిన ఎమ్మెల్యేకు కాలనీ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి సమర్థంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన కార్పొరేటర్ సాగి సంతోష్ రావు, పద్మావతి కాలనీ అధ్యక్షులు నాగండ్ల రవికుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటై ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి వెంట వచ్చిన కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, సభ్యులు చూపిన ఐక్యత కాలనీ భవిష్యత్తుకు బలమైన పునాది అని అభిప్రాయపడ్డారు. అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుని రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీవాసులు ఆకాంక్ష వ్యక్తం చేశారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల, జనరల్ సెక్రటరీ రాచర్ల శ్రీనివాస్ తెలిపారు.



# నిరుపేద కుటుంబానికి నైనిష ఫౌండేషన్ ఆర్థిక సాయం..

- **ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు ఆశాదీపం నైనిష ఫౌండేషన్.**

**మణుగూరు.జూలై 11(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, మణుగూరు మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన బట్ట శ్రీను ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో , అన్నదమ్ములకి ఇద్దరికీ ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటోంది. శ్రీను మరణానికి ముందే ఆయన సోదరుడు కూడా మరణించగా, చిన్నతనంలోనే తండ్రులని కోల్పోవడంతో కుటుంబం వరుస విషాదాలను చవిచూసింది.ఈ కుటుంబం దయనీయ పరిస్థితిని తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి, కుటుంబానికి రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే శ్రీను మరియు వారి తమ్ముడి కుమార్తెలు ముగ్గురి విద్యాభారాన్ని నైనిష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడతామని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మట్టపల్లి సాగర్ యాదవ్, జర్నలిస్ట్ పోదిల వీరబాబు, అడ్వకేట్ ఈర్ల రాము, జర్నలిస్ట్ మిట్టపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ, ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు పడుతున్నాం

- **రాజుపేట గ్రామ యువకుడు రమేష్**

**మంగపేట జూలై 11డీడీ 9 వార్త**



మండలంలోని రాజుపేట గ్రామంలో మీ సేవ మరియు ఆధార్ సెంటర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాజుపేట గ్రామ యువకులు ఉండవల్లి రమేష్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. గతంలో రాజుపేట కేంద్రంగా మీ సేవ సెంటర్ ఉండవల్ల చుట్టుపక్కల ఉన్న సుమారు 20 గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేదని, ప్రస్తుతం ఏదైనా సర్టిఫికెట్స్ ఆన్ లైన్ చేసుకోవడం కోసం మండల కేంద్రంకి వెళ్లే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, విద్యార్థులు, రైతులు సైతం సుమారు 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రంకి వెళ్లడం వల్ల డబ్బుతో పాటు సమయం కూడా వృధా అవుతుందని తెలిపారు. అదే విధంగా నూతన ఆధార్ సెంటర్ కూడా ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ప్రజలకు ఆధార్ సేవలు దగ్గరలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని నూతన మీ సేవ కేంద్రం మరియు ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు

# ఆర్జీ1లో తాడిచర్ల–2 బ్లాక్ సాధన విజయోత్సవాలు

- **స్వీట్లు పంచుకొని సంబరాలు**
- **జీడీకే-1అండ్ 3 ఇంక్లైన్ గనిలో ప్రత్యేక కార్యక్రమం**
- **సింగరేణి భవిష్యత్తుకు తాడిచర్ల–2 బ్లాక్ మైలురాయి : జీఎం డి. లలిత్ కుమార్**
- **ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందేశాన్ని ఉద్యోగులకు వివరించిన అధికారులు**

**పెద్దపల్లి బ్యూరో, జూలై 11(డీడీ9 వార్త):**

తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడం సందర్భంగా రామగుండం ఏరియా-1 పరిధిలో శనివారం విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీడీకే 1అండ్ 3 ఇంక్లైన్ గనిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... తాడిచర్ల-2 బ్లాక్ సాధన సింగరేణి సంస్థ భవిష్యత్తుకు ఎంతో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఉద్యోగి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంతో పాటు అన్ని గనులు, విభాగాల్లో విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేసి తాడిచర్ల-2 బ్లాక్ సాధన పట్ల ఆనందాన్ని పంచుకున్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందేశంతో కూడిన కరపత్రాలను ఉద్యోగులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన సందేశాన్ని చదివి వినిపిస్తూ, తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ మైనింగ్ లీజు సాధనతో సింగరేణి సంస్థకు సుస్థిర భవిష్యత్తు లభించిందని, సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం, కొత్త బొగ్గు గనుల సాధన, ఉత్పత్తి వ్యయ నియంత్రణ, సాంకేతిక అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

విజయోత్సవాల్లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ సుజోయ్ మజుందార్, ఎస్‌వో టు జీఎం చంద్రశేఖర్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, జీడీకే1 గ్రూప్ ఏజెంట్ ఎల్. రమేష్, జీడీకే11 గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, జీడీకే ఓసీ5 ప్రాజెక్టు అధికారి రమేష్, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సీఎంఓఏఐ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల శ్రీనివాస్, సీనియర్ పీవో హనుమంతరావు, జీఎం కార్యాలయ ఇన్‌చార్జి రాజు, జీఎం కార్యాలయ ఉద్యోగులు, ఆర్జీ1 పరిధిలోని జీడీకే1, 2, 2ఏ, 11 ఇంక్లైన్ గనులు, ఓసీ5తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.









# స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి..

- **ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ ఖజానాను దోచుకునే అధికారులను ఉపేక్షించొద్దు.**
- **ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి..**
- **మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్.**

**మణుగూరు.జూలై 11(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గంలోని పలు ఏజెన్సీ మండలాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ స్థానికంగా నివాసం ఉండకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఏజెన్సీ అలవెన్స్‌ను కల్పిస్తోందన్నారు. అయితే కొందరు అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించకుండా సమీప పట్టణాల్లో ఉంటూ రోజూ రాకపోకలు చేస్తూనే ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నా యని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు తమ బాధ్యత లను విస్మరించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులు అందుబాటులో లేక పోవడంతో గిరిజనులు, ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని అన్ని శాఖల్లో సమగ్ర విచారణ చేపట్టి, స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారుల వివరాలను వెలుగులోకి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అలవెన్స్ పొందినట్లు తేలితే, సంబంధిత అధికారుల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేయడంతో పాటు శాఖాపరమైన, అవసరమైతే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజల పన్నుల రూపంలో వచ్చే ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనాలకే వినియోగించబడాలని, ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని ఆమె అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించేలా ప్రభుత్వం కఠినమైన పర్యవేక్షణ వ్యవస్థ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించి స్పష్టమైన చర్యలు ప్రకటించా లని, లేనిపక్షంలో ప్రజా సంఘాలు, గిరిజన సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులతో కలిసి దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మాజీ జడ్పీటీసీ పాల్వంచ దుర్గ హెచ్చరించారు.



# రూ.10 లక్షల రూపాయల అంచనా వ్యాయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం.

- **ప్రజల సౌకర్యమే లక్ష్యంగా... నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం.**

**మణుగూరు.జూలై 11(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని అశోక్ నగర్‌లో టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలోని ముత్యాలమ్మ గుడి వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం నాడు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మణుగూరు పట్టణంలోని ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ సీసీ రోడ్డు ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మండల ముఖ్య నాయకులు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచేలా కృషి చేయాలి

- **ఇన్స్ట్రక్టర్లు,ఆయాలకు నియామక పత్రాలు అందజేసిన మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య**

**బోనకల్,జూలై 11,(డీడీ9 వార్త):**

బోనకల్ మండలంలో బోనకల్,చొప్పకట్ల పాలెం, ముష్టికుంట్ల,తూటికుంట్ల,చిన్నబీరవల్లి ప్రీ ప్రైమరీ పాఠశాలలకు సంబంధించి ఆరుగురు ఇన్స్ట్రక్టర్లు తో పాటు ఆరుగురు ఆయాలుగా ఎంపికైన వారి జాబితాలను మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో శనివారం విడుదల చేశారు,నూతనంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు,ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచేలా కృషి చేయాలని సూచించారు.అంకితభావంతో పనిచేసి ప్రీ ప్రైమరీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు,



# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

- **ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్వీ నాయకులు**
- **స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక**

**భద్రాచలం టౌన్, జూలై 11 (డిడి9 వార్త):**

భద్రాచలం మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా పెంచుతున్న ఫీజులను వెంటనే నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్వీ (BRSV) విద్యార్థి సంఘం నాయకులు శనివారం మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు కీసర యువరాజు, ఇమంది నాగేశ్వరరావులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై పెనుభారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వీడాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడ్ల రాజు, విజయగిరి సాయిహర్షిత్, దామెర్ల సంపత్, రంజిత్ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# పోలవరం ముంపు ముప్పుపై మౌనం వీడాలి

- **బ్యాక్‌వాటర్ వాస్తవాలను ప్రజల ముందుంచాలి**
- **అసంపూర్తి కరకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి**
- **ప్రభుత్వాలను డిమాండ్ చేసిన సీపీఐ నేతలు**

**భద్రాచలం, జూలై 11 (డిడి9 వార్త)**




పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలానికి పొంచి ఉన్న ముంపు ముప్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మౌనాన్ని వీడాలని, వాస్తవాలను ప్రజల ముందుంచాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యుడు రావులపల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గోదావరికి వరదలు వచ్చినప్పుడు హడావుడి చేయడం, ఆ తర్వాత సమస్యను గాలికి వదిలేయడం అధికార యంత్రాంగానికి పరిపాటిగా మారిందని విమర్శించారు.

**ప్రభుత్వాల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

పోలవరం బ్యాక్‌వాటర్ వల్ల భద్రాచలం ప్రాంతానికి ఎంతటి ముప్పు ఉందనే అంశంపై ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, శాస్త్రీయ అధ్యయనాలు, సాంకేతిక నివేదికలను ప్రభుత్వం బయటపెట్టాలని వారు కోరారు. పరస్పరం నెపం నెట్టుకునే ధోరణి మానుకుని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. భద్రాచలాన్ని రక్షించే కరకట్ట నిర్మాణం అసంపూర్తిగా ఉండటం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, దీనిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని హెచ్చరించారు.

**అప్రమత్తంగా ఉండాలి..**

రానున్న వరదలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, పోలీసు, వైద్య, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ఏజెన్సీ గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు నిర్వహించాలని, వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, ప్రజాధనం వృథా కాకుండా పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని వారు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సీపీఐ నాయకులు నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య, కంభంమెట్టు శ్రీను, మారెడ్డి శివాజీ, మీసాల భాస్కరరావు, ఎస్‌వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, మహేష్, సాధనపల్లి సతీష్, వేణు, గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా శంకర్‌పల్లి మండలంలో జనసేన కార్యకర్తల సమావేశం

- **SIR పై పార్టీ శ్రేణులకు ప్రత్యేక అవగాహన**
- **ఓటరు నమోదు, సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపు**

**శంకర్‌పల్లి,జూలై 11,(డిడి9 వార్త)**

మండలంలో సాయికుమార్ గౌడ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన జనసేన కార్యకర్తల సమావేశంలో SIR (Special Intensive Revision) పై మరింత అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడం, తప్పులు ఉంటే సరిదిద్దడం, కొత్త ఓటర్లను చేర్చడం, బూత్ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, బూత్ కమిటీల ఏర్పాటు, స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. సమావేశంలో జనసేన నాయకులు ఆరికట్ల తనూజ రెడ్డి,మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల సన్నిధిలో ఆదివాసి బ్రాడ్కాస్టింగ్ ఛానల్ పోస్టర్ ఆవిష్కరణ

- **ఆదివాసీల చరిత్రను బాహ్య సమాజానికి తెలియజేయడం కోసమే ఛానల్ ఆవిష్కరణ జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరరావు**

**తాడ్వాయి మండలం (డిడి9 వార్త రిపోర్టర్)**

శని వారం ఆదివాసీ మూలలైన సమ్మక్క సారలమ్మ తల్లుల సన్నిధిలో ఆదివాసీ బ్రాడ్ కాస్ట్ (ABC) ఛానల్ ని ఖానాపూర్ (MLA) వెడమ బొజ్జు పటేల్ చేతులమిదిగా ఘనంగా ఛానెల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలొ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం (ASU) అధ్యక్షులు కొప్పుల రవి, ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇర్ప సునీల్ దొర, పూజారి సిద్ధబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు వేడమ బొజ్జు ఖాన పూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు జీవన విధానం గోండుల రాజరిక చరిత్ర కోయల చరిత్ర చాలా ప్రాచీనమైనవని ప్రకృతితో సంబంధం అయిన ఆదిమ తేగల మూలాన్ని రక్షించుకునే దిశగా ఈ ఛానల్ కృషి చేయాలని అన్నారు ఆదివాసీల ప్రత్యేక ఛానళ్లు రాష్ట్రంలో లేవని ఆదిశగా ఈ ఛానల్ ప్రయాణం చేయాలన్నారు

జాయింట్ డైరెక్టర్ బుగ్గ కోటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ నిర్మాణం చేయాలన్నప్పుడు కేవలం 24 గంటల్లో ఒక నమూనా రూపొందించామని 7 రోజుల్లో పదివేల బొమ్మల తాళపత్ర గ్రంథ చరిత్రను పడుగ బొమ్మల చరిత్రను రాతి చిత్రాల చరిత్రను స్థిరీకరణ చేసి 100 రోజుల్లో ఆలయ నిర్మాణంలో ఆదిమ చరిత్ర నిలిచేలా చేసిన ఘనత మాపరిశోధన కేంద్రందిఈ యొక్క పదివేల బొమ్మల చరిత్రతో పాటు




ఇలవేల్పు జాతర చరిత్రలు ప్రాచీన చరిత్రలు ఆదివాసి భాషల రక్షణ ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు పకృతి పరమైన జ్ఞానం పూర్వ ఆహార సేకరణ ఔషధ మొక్కల వినియోగం లాంటి అనేక చారిత్రక అంశాలను ఈఛానల్ ద్వారా మేము సమాజానికి అందించనున్నట్లు పేర్కొన్నారు ఈయొక్క ఛానల్ ను అధిక సంఖ్యలో సబ్స్క్రైబ్ చేసుకొని మా ఛానల్ కు తోడ్పాటు అందించాలని కోరారు ఆదివాసీల అస్తిత్వంకి సంబంధించిన అనేక అంశాలను దీనిలో పొందుపరచనున్నట్లు తెలిపారు 3 నుండి 7 గోట్లు 101 కోయ రాజ్యాలు 18 శక్తి పీఠాలు సింధు లోయ నాగరికత నర్మదా నాగరికత చరిత్ర కోయ చరిత్ర అని నిరూపణ చేసే తాల పత్ర గ్రంథాల చరిత్ర ను కూడ బయటికి తీసుకురానున్నట్లు తెలిపారుv

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ భద్రాచలం ఇంచార్జి



- **రైతు సభ కాదు.. 'ముఖ్యమంత్రి ఆక్రోశ సభ'గా మారింది**
- **సీఎం స్థాయికి తగని భాష: రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై భద్రాచలం బీఆర్ఎస్ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ మండిపాటు**

**భద్రాచలం, జూలై 11 (డిడి9 వార్త):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవికి తగని రీతిలో వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని, ఇది దురదృష్టకరమని బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. శనివారం భద్రాచలంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, రాష్ట్ర సమస్యలను గాలికొదిలేసి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ముఖ్యమంత్రి స్థాయికి తగదని హితవు పలికారు.

**ప్రజా వ్యతిరేకతకు 'ఆక్రోశ సభ' నిదర్శనం:**

నిన్న నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ, అసలైన రైతుల సభగా కాకుండా ముఖ్యమంత్రి 'ఆక్రోశ సభ'గా మారిందని రాంప్రసాద్ ఎద్దేవా చేశారు. సభకు ప్రజల నుంచి ఆశించిన స్పందన లేకపోవడం వల్లే 25 వేల కుర్చీలు కూడా నిండలేదని, ఇది కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సభకు తరలించిన ఖాళీ బస్సులే ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు, స్వయం సహాయక సంఘాలపై ఒత్తిడి తెచ్చి ప్రజలను సభకు బలవంతంగా తరలించారని ఆరోపించారు.

**కేసీఆర్ హయాంలోనే రైతులకు మేలు:**

గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా 11 విడతల్లో రూ. 73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందని, అప్పుడు ఏనాడు ప్రజాధనాన్ని వృథా చేస్తూ సభలు నిర్వహించలేదని గుర్తు చేశారు. సీఎం ప్రసంగం ఏమాత్రం ఆకట్టుకోకపోవడంతో ప్రజలు సభ మధ్యలోనే వెనుతిరిగారని ఆయన పేర్కొన్నారు. సీఎం వ్యాఖ్యలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని రాంప్రసాద్ హెచ్చరించారు.



## బెంగాల్‌లో సౌరవ్ గంగూలీ స్టీల్ ప్లాంట్ నిర్మాణం.. రూ.2,500 కోట్ల ప్రాజెక్టులో జాప్యం

- **పశ్చిమ బెంగాల్‌లో సౌరవ్ గంగూలీ స్టీల్ ప్లాంట్ నిర్మాణం ఆలస్యం**
- **గతంలో ఆయన చెప్పిన గడువు సమీపిస్తున్నా ప్రారంభం కాని ఉత్పత్తి**
- **రూ.2,500 కోట్ల పెట్టుబడితో కెప్టెన్ స్టీల్‌తో కలిసి ఈ ప్లాంట్ నిర్మాణం**
- **ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 6,000 ఉద్యోగాలు వస్తాయని అంచనా**

**డిడి9 వార్త :**

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పశ్చిమ బెంగాల్‌లో చేపట్టిన భారీ ఉక్కు పరిశ్రమ (స్టీల్ ప్లాంట్) నిర్మాణ పనుల్లో జాప్యం నెలకొంది. గంగూలీ గతంలో ప్రకటించిన గడువు సమీపిస్తున్నప్పటికీ, వాణిజ్యపరమైన ఉత్పత్తి ఇంకా ప్రారంభం కాలేదు. పశ్చిమ మిడ్నాపూర్ జిల్లాలోని గర్బేటాలో సుమారు రూ. 2,500 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారు.

ప్రముఖ టీఎంటీ బార్ల తయారీ సంస్థ 'కెప్టెన్ స్టీల్' భాగస్వామ్యంతో గంగూలీ ఈ గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, ఏటా 8 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే సామర్థ్యం దీనికి ఉంటుంది. దీనివల్ల కెప్టెన్ స్టీల్ సంస్థ మొత్తం వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 13 లక్షల టన్నులకు చేరుకోనుంది.

2025 ఫిబ్రవరిలో ఈ ప్రాజెక్టు పురోగతిపై గంగూలీ మాట్లాడుతూ, "మేము స్టీల్ ప్లాంట్ నిర్మిస్తున్నాం. అయితే పనులు రెండు నెలల్లోనే పూర్తి కావాలని అందరూ ఆశిస్తారు, కానీ వాస్తవానికి అది సాధ్యం కాదు. దీనికి 18 నుంచి 20 నెలల సమయం పడుతుంది" అని పేర్కొన్నారు. అప్పటి నుంచి దాదాపు 17 నెలలు గడిచినప్పటికీ, ఉత్పత్తి ప్రారంభంపై ఇప్పటివరకు స్పష్టత రాలేదు. పర్యావరణ, కాలుష్య నియంత్రణ అనుమతులతో పాటు, 350 ఎకరాల భూసేకరణ వంటి ప్రక్రియల కారణంగానే ప్రాజెక్టులో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వాస్తవానికి ఈ ప్రాజెక్టును తొలుత సాల్బోనిలో ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ, తదనంతర పరిణామాల వల్ల గర్బేటాకు మార్చారు. ఈ ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే తొలి దశలో సుమారు 6,000 మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు. గంగూలీకి ఉక్కు రంగంలో 2007 నుంచే ప్రవేశం ఉంది. ఇప్పటికే ఆయనకు అసన్‌సోల్, పాట్నాల్లో ఉన్న చిన్న తరహా స్టీల్ ప్లాంట్లలో పెట్టుబడులు ఉన్నాయి.

# ఆపరేషన్ డ్రీమ్ థియేటర్



భారతీయ కళాకారుడు పీకే మహానందియా దిల్లీలో వీధి చిత్రకారుడు. ఆ సమయంలో స్వీడన్ నుంచి పర్యాటకురాలిగా వచ్చిన ఓ అమ్మాయితో ఆయనకు పరిచయం ఏర్పడి.. అది ప్రేమగా మారి వారిద్దరూ వివాహం చేసుకున్నారు. పెళ్లయిన కొన్నాళ్లకు ఆ అమ్మాయి "మళ్లీ ఆగస్టులో వస్తాను సరేనా" అని చెప్పి తన స్వదేశానికి వెళ్తుంది. కానీ.. ఆమె చెప్పిన గడువు అయిపోయినా తను తిరిగి రాదు. దీంతో తన భార్యను ఎలాగైనా చేరుకోవాలని నిర్ణయించుకున్నాడు పీకే. విమానం టికెట్ కొనే ఆర్థిక స్తోమత లేకపోయినా.. తన సైకిల్‌పైనే దిల్లీ నుంచి స్వీడన్‌కు ప్రయాణం మొదలు పెట్టి ఎట్టకేలకు తన సతీమణిని చేరుకున్నాడు. ఇప్పుడీ కథను డాక్యుమెంటరీ రూపంలో 'ది సైకిల్ ఆఫ్ లవ్' పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది నాయిక ప్రియాంక చోప్రా. ఆమె ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ డాక్యుమెంటరీకి ఆస్కార్ అవార్డు గ్రహీత ఓర్లాండో వాన్ ఐన్సీడెల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే దీని ట్రైలర్‌ను పంచుకుంటూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది ప్రియాంక. "ప్రేమ కోసం ఖండాలు దాటుతూ సైకిల్‌పై సాగిన పీకే మహానందియా అద్భుత ప్రయాణం గురించి మొదటిసారి విన్నప్పుడు ఆశ్చర్యపోయాను. 'ది సైకిల్ ఆఫ్ లవ్' ఒక గొప్ప సాహసయాత్రే కాకుండా.. లోతైన మానవీయ కథ కూడా" అని తన పోస్ట్‌లో పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ అమెరికాలో ఆగస్టు 28న, యూకేలో సెప్టెంబరు 18న థియేటర్లలోకి రానుంది.

# ఎప్పటికైనా అవే శాశ్వతం




'ఉస్తాద్ భగత్ సింగ్'తో ఈ ఏడాది ప్రారంభంలోనే తెరపై మెరిసి ప్రేక్షకుల్ని అలరించింది రాశీ ఖన్నా. ఈ భామ ఖాతాలో అక్షయ్ కుమార్‌తో నటిస్తున్న ఓ సినిమా కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రాన్ని అనీజ్ బాజ్మీ తెరకెక్కిస్తున్నారు. విద్యా బాలన్ కీలక పాత్ర పోషిస్తుంది. తాజాగా రాశి.. ఇందులో తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాలో పంచుకుంటూ తన అనుభవాల్ని పంచుకుందామె. "ప్రతి షెడ్యూల్ మనకు ఏదో ఒక విషయాన్ని నేర్పుతుందని ఎప్పుడూ నమ్ముతా. షూటింగ్ మధ్యలో అనారోగ్యం బారిన పడటం ఏ మాత్రం మంచిది కాదు. నిజానికి కొన్ని సందర్భాల్లో నేను శారీరకంగా కష్టపడాల్సి వచ్చేది. కానీ అప్పుడు కుటుంబ సభ్యుల నుంచి వచ్చే ఫోన్ కాల్, యూనిట్‌లోని వారందరూ 'క్షేమంగానే ఉన్నారా?' అని అడిగే ఆప్యాయత.. ఇవన్నీ ఆరోజు భారాన్ని ఒక్కసారిగా తగ్గించేవి. ఈ సినిమా చిత్రీకరణ పూర్తవడం గురించి ఆలోచించినప్పుడు.. నాకు అలసట కాదు కృతజ్ఞతభావమే గుర్తొస్తుంది. ఇవన్నీ నా సినీ ప్రయాణంలో మంచి జ్ఞాపకాలు. ఎంతదూరమెళ్లినా.. ఎప్పటికైనా అవే మనతో శాశ్వతంగా ఉంటాయ"ని ఆ పోస్ట్‌లో పేర్కొంది రాశి.

# 'మసూద' డైరెక్టర్‌తో నాగ చైతన్య నెక్స్ట్ ప్రాజెక్ట్..?

దర్శకుడు సాయి కిరణ్ 'మసూద' చిత్రంతో అద్భుతమైన విజయాన్ని అందుకుని మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అయితే ఈ సినిమా విడుదలై చాలా కాలం గడిచినా, ఆయన తదుపరి చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా వెలువడలేదు. తాజాగా ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సాయి కిరణ్ ఇప్పటికే ఓ హారర్ థ్రిల్లర్ కథను సిద్ధం చేసుకుని, దానిని ఇటీవల నాగ చైతన్యకు వినిపించినట్లు సమాచారం. కథ మొత్తం విన్న నాగ చైతన్య ఇంకా తన నిర్ణయాన్ని వెల్లడించలేదని తెలుస్తోంది. ఒక వేళ సాయి కిరణ్ చెప్పిన కథకు నాగ చైతన్య గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆయన కెరీర్‌లో ఇదే తొలి హారర్ థ్రిల్లర్ చిత్రం కానుంది.

దీంతో ఈ ప్రాజెక్ట్‌పై సహజంగానే మంచి అంచనాలు ఏర్పడే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే సాయి కిరణ్ - నాగ చైతన్య కాంబినేషన్‌లో సినిమా నిజంగానే పట్టాలెక్కుతుందా లేదా అనే విషయంపై అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్ నిర్మించే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఇక ప్రస్తుతం నాగ చైతన్య, కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వృషకర్మ' చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.





# ఆపరేషన్ సుకుమారి

అల్లంత దూరాన కనిపించే చందమామలాంటిదే దామిని కూడా. ఆమెని ఎవ్వరూ ముట్టుకోలేరు, హత్తుకోలేరు. అలాంటి అమ్మాయికి పెళ్లి చేయడం కోసమే ఆ ఊళ్లో ఆపరేషన్ సుకుమారి మొదలైంది. ఫలితం మాత్రం కనిపించదు. కానీ ఓ అబ్బాయి మాత్రం ఆమె గురించి తెలుసుకోకుండానే ఎంతో ఇష్టపడి పెళ్లి చేసుకున్నాడు. మరి ఆ తర్వాత అతనికి ఎదురైన అనుభవాలు ఎలాంటివో తెలియాలంటే 'ఓ..! సుకుమారి' చూడాల్సిందే. తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటించిన చిత్రమిది. భరత్ దర్శన్ దర్శకత్వం వహించారు. మహేశ్వరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. ఈ నెల 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి గురువారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. తాకగానే షాక్ కొట్టే ట్రాన్స్‌ఫార్మర్‌లాంటి ఓ అమ్మాయి చుట్టూ తిరిగే కథతో ఈ చిత్రం రూపొందినట్టు ట్రైలర్ చాటుతోంది. ప్రేమ, కామెడీ, భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ రూపొందించినట్టు తెలుస్తోంది. "ఇంటిల్లిపాదికీ వినోదం పంచే మరో కొత్త తరహా కథ ఇది. తిరువీర్ అమాయకమైన పల్లెటూరి యువకుడిగా పాత్రలో సహజంగా నటించారు. ఐశ్వర్య రాజేశ్ అందం, నటనతో అలరిస్తారు. ప్రతి పాత్ర ఇందులో వినోదం పంచుతుంది. ఒక సమస్యని ఎదుర్కొంటున్న జంట జీవితంలో ప్రేమ, ఆనందం ఎలా చోటు చేసుకున్నాయన్నది ఈ కథలో కీలకమ"ని సినీ వర్గాలు చెప్పాయి.



# 'థర్డ్ ట్రైమెస్టర్' ఇలా ఉంటుంది..

గర్భిణీలకు గర్భధారణ చివరి దశలో నిద్రలేమి, అలసట, పదే పదే బాత్‌రూమ్‌కు వెళ్లాల్సి రావడం లాంటి శారీరక ఇబ్బందులు ఎదురుకావడం సహజమే. ఈ నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె (Deepika Padukone) ప్రస్తుతం తన 'థర్డ్ ట్రైమిస్టర్' అనుభవాలను అభిమానులతో పంచుకున్నారు. ఆమె రెండో బిడ్డకు జన్మనివ్వబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గర్భంతో ఉన్న మహిళలు పడే ఇబ్బందులను వివరిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఫన్నీ రీల్‌ను ఆమె షేర్ చేశారు. నిండు గర్భిణీగా ఉన్నప్పుడు రాత్రిళ్లు నిద్రలేచి పదే పదే బాత్‌రూమ్‌కు వెళ్లడం ఎంత ఇబ్బందిగా ఉంటుందో ఆ వీడియోలో చూపించారు. సోషల్ మీడియాలో ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది.

ఇక దీపికా, రణ్‌వీర్ దంపతులకు 2024 సెప్టెంబరులో తొలి సంతానంగా ఆడబిడ్డ (దువా) జన్మించిన సంగతి తెలిసిందే. బిడ్డ పుట్టిన తర్వాత నుంచి దీపిక తన పని గంటల విషయంలోనూ స్పష్టమైన నిబంధనలు పెడుతున్నారు. సినిమాల విషయానికొస్తే షారుఖ్ ఖాన్ 'కింగ్', అల్లు అర్జున్ పాన్ ఇండియా చిత్రం 'రాకా'లో దీపిక నటిస్తున్నారు. అలాగే సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ అండ్ వార్' చిత్రంలోనూ ఆమె అతిథి పాత్రలో మెరవనున్నారు.



# బాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్న నిహారిక..

యూట్యూబర్‌గా, కంటెంట్ క్రియేటర్‌గా తనకంటూ స్పెషల్ ఈమేజ్‌ను క్రియేట్ చేసుకున్న ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక ఎన్ఎమ్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి వెండితెరపై కూడా సక్సెస్ అందుకుంటుంది. ఇప్పటికే తెలుగులో రెండు చిత్రాలు చేసిన నిహారిక.. తాజాగా 'హృదయం మురళి' సినిమాతో తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో నిహారిక ఎన్ఎమ్ తన సహసిద్ధమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇలా తెలుగు, తమిళంలో వరుస సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు.. ఇప్పుడు బాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీకి సిద్ధమైంది. బాలీవుడ్‌లో ఈమె నటిస్తున్న చిత్రం 'భాయ్ తేరా స్టార్ హై'. వివేక్ బి. అగర్వాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాఘవ్, సంజయ్ కపూర్, బర్ఖా సింగ్, నిహారిక ఎన్ఎమ్, చందన్ రాయ్ సన్యాల్ తిదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదల కాగా.. నవ్వులు, ఎమోషన్స్ అండ్ రొమాన్స్‌తో సూపర్ రెస్పాన్స్ సొంతం చేసుకుంటుంది. దీంతో హిందీలో కూడా నిహారిక ఎంట్రీ గ్రాండ్‌గా ఉండనుందని తెలుస్తుండగా.. ఈమెకు అక్కడ మరో ఆఫర్ దక్కినట్లు సమాచారం. అయితే ఈసారి ఇది ఓ లేడీఓరియెంటెడ్ చిత్రమని టాక్. ప్రస్తుతం కథ చర్చలు జరుగుతుండగా.. త్వరలో అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు సమాచారం. ఇది ఆమె కెరీర్‌లో ఒక ఎగ్జైట్‌మెంట్ ప్రాజెక్ట్ కానుందని తెలుస్తుండగా.. భవిష్యత్తులో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ లిస్ట్‌లో చేరనుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# చిన్నారులను అలరించే కథాంశంతో 'సూపర్ హీరో బాబు'



అర్జున్ దాస్, శాండీ మాస్టర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సూపర్ హీరో బాబు' (Super Hero Babu). విఘ్నేశ్ వేణుగోపాల్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సోల్జర్స్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై కె.ఎస్.సినిష్, శంజన్ జి సంయుక్తంగా నిర్మించారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీ ఓ సరికొత్త కథాంశంతో రూపొందుతున్నట్లు చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా చిన్నారులను ఆకట్టుకునే అంశాలను మేళవించి తీర్చిదిద్దినట్లు తెలిపింది. శాండీ మాస్టర్, అర్జున్ దాస్ కాంబోలో వచ్చే సీన్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయట. హేషమ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500201. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.